తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 175 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శనివారం 30 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో వారికే తొలి ప్రాధాన్యం

# అదనపు గదులకు అనుమతి

- కూలీలు,సాగుభూమిలేని వారికి,పారిశుద్ధ్య కార్మికులను ప్రాధాన్యత ఇవ్వాలన్న సీఎం
- ఇళ్ల కేటాయింపులో జాగ్రత్తలు తీసుకోవాలన్న ముఖ్యమంత్రి
- అదనపు గదులు కోరుకుంటే లబ్ధిదారులకు అవకాశమివ్వాలని సూచన



శాసనసభ / హైదరాబాద్ : ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే విషయంలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ఈరోజు సాయంత్రం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేనివారు, పారిశుద్ధ్య కార్మికులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తొలి దశలో సొంత స్థలాలు ఉన్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మిగతా »»3లో

## సీఎం ఎంపిక మరింత

# ఆలస్యం కానుందా? కారణమిదేనా..!



ఢిల్లీ / శాసనసభ : మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై ఇంకా ఉత్కంఠ వీడలేదు. ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ ఉత్కంఠ మరిన్ని రోజులు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వయంగా రంగంలోకి దిగి చర్చలు జరిపినా సమస్య మాత్రం కొలిక్కి రాలేదు.ఎటు తెగని పంచాయితీగా మారిపోయింది. నవంబర్ 23న విడుదలైన మహారాష్ట్ర అసెంబ్లీ ఫలితాల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది.

3లో

# జైలుకెళ్లిన వారు సీఎం అవుతారన్న

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన కవిత!



- జైలుకెళ్లిన వారు సీఎం అవుతారంటే కవితకు అవకాశం ఉందన్న రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి పదవి కాంట్రవర్సీ వ్యాఖ్యల కోసం లేదన్న కవిత
- జైలు జీవితం చిన్న గ్యాప్.. వెనక్కి తగ్గేది లేదన్న కవిత

శాసనసభ / హైదరాబాద్ : జైలుకెళ్లిన వారు సీఎం అవుతారంటే బీఆర్ఎస్ నుంచి కవితకు ఆ అవకాశం ఉందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం తెలిసిందే. "జైలుకెళ్లి వచ్చిన వారు సీఎం అవుతారనే ఆలోచనతో కేటీఆర్ పదేపదే జైలుకు వెళతానని చెబుతున్నారు... కానీ ఆ అవకాశం కవితకు ఉంది" అని సీఎం ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు.

మిగతా »»3లో

## రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల

# పథకం ముహూర్తం ఇదే:

## కేసీఆర్ దీక్షపై కోమటిరెడ్డి సంచలనం



శాసనసభ / హైదరాబాద్ : వచ్చే నెలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా రాంరెడ్డి గార్డెన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.కేసీఆర్ పదేళ్లలో ఎవరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని ఆరోపించారు. లక్షల కోట్లు అప్పు చేసి కాళేశ్వరం కడతా అని చెప్పి..కూలిపోయే కాళేశ్వరం కట్టారని విమర్శించారు.తమ ప్రభుత్వం వచ్చిన మూడో రోజు నుంచే ప్రజా ప్రభుత్వం పడిపోతుందని విమర్శించారని మండిపడ్డారు. వచ్చే మూడేళ్లలో ప్రతీ ఊరికి బీటీ రోడ్, మండలం నుంచి జిల్లా కేంద్రానికి రహదారి విస్తరణ చేస్తామని చెప్పారు. సంక్రాంతికి ఎకరాకు 7వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

మిగతా »»3లో

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,

# కేటీఆర్‌పై కొండా సురేఖ

## సంచలన ఆరోపణలు



- గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆరోపణ
- గతంలో గురుకులాల కార్యదర్శిగా పని చేశారన్న కొండా సురేఖ
- ఏదో తప్పు చేసినందువల్లే పదేపదే జైలుకు పోతానని కేటీఆర్ అంటున్నాడని వ్యాఖ్య

# మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు ఇజ్రాయెల్

## సాంకేతిక పరిజ్ఞానం అందించనుంది



- ఏఐ, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్న మంత్రి
- రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఆసక్తి
- సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి
- మంత్రి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఇజ్రాయెల్ రాయబారి

శాసనసభ / హైదరాబాద్ : మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ఇజ్రాయెల్ ముందుకు వచ్చిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు ఆ దేశ రాయబారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఆసక్తి కనబరచడం సంతోషంగా ఉందన్నారు.ఏఐ,సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణకు సహకరించాలని కోరారు.

## రేవంత్ రెడ్డికి గ్రామాల్లోకి వెళ్లి

# ఏడాది పాలనపై తెలుసుకునే దమ్ముందా?

- కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్న కేటీఆర్
- ఉద్యమంలో లేని వాళ్లు తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శ



## సోనియా గాంధీ పట్ల తెలంగాణలోని అన్ని పార్టీలు

# కృతజ్ఞతతో ఉండాలి



## ఒకరిపై ఒకరం విమర్శలు చేసుకుంటుంటే గెలుస్తామా?:

# మహారాష్ట్రలో ఓటమిపై

## ఖర్గే కీలక వ్యాఖ్యలు

- ఐక్యత లేకపోవడం, పరస్పర విమర్శలు దెబ్బతీశాయన్న ఖర్గే
- కలిసికట్టుగా లేకుంటే ప్రత్యర్థులపై ఎలా పోరాడాగలమన్న ఖర్గే
- ఈ ఫలితాల నుంచి పాఠాలు నేర్చుకోవాల్సి ఉందన్న ఏఐసీసీ అధ్యక్షుడు



## రాజీనామా చేయమంటే పారిపోయిన రేవంత్ రెడ్డిపై

# ఒక్క ఉద్యమ కేసైనా ఉందా?



- తెలంగాణ ప్రకటనపై కేంద్రం వెనక్కి వెళ్ళినప్పుడు ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందన్న హరీశ్ రావు
- ఉద్యమం సమయంలో రేవంత్,కిషన్ రెడ్డి రాజీనామా చేయలేదని విమర్శ
- రేవంత్ రెడ్డిపై ఓటుకు నోటు కేసు మాత్రం ఉందని ఎద్దేవా

శాసనసభ / హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒక్క ఉద్యమ కేసైనా ఉన్నదా? నాపై వందల కేసులు ఉన్నాయని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.

మిగతా »»3లో

## వెనక్కి తగ్గిన తెలంగాణ ప్రభుత్వం..

# లగచర్ల భూసేకరణ నిలిపివేస్తూ ప్రకటన




- ఆ తర్వాత రైతుల అరెస్టులతో ఆందోళనకర పరిస్థితులు
- అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన బాటపట్టిన బాధితులు
- ఎన్‌హెచ్ఆర్‌సీని కూడా ఆశ్రయించిన వైనం

శాసనసభ
శనివారం 30 నవంబర్ - 2024

# ఈ రాత్రికే సీఎం పేరు ప్రకటన! ప్రమాణస్వీకారం ఎప్పుడంటే..!




శాసనసభ / హైదరాబాద్ :మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చి దాదాపు 10 రోజులవుతోంది. కానీ ఇప్పటి వరకు కొత్త ప్రభుత్వం ఏర్పడలేదు. పైగా మహాయుతి కూటమి ఘన విజయాన్ని అందుకుంది.ప్రజలు గొప్ప విజయాన్ని అందించారు. కానీ ఎన్డీఏ కూటమి మాత్రం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. మహాయుతి కూటమి (బీజేపీ, శివసేన, ఎన్సీపీ)లో నెలకొన్న అంతర్గత విభేదాలే కారణమని తెలుస్తోంది. ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన.. బీహార్ ఫార్ములా అమలు చేయాలని.. నితీష్‌కుమార్‌లాగానే షిండేను ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తోంది. బీహార్‌లో నితీష్ కుమార్ పార్టీకి మెజార్టీ లేకపోయినా సీఎంగా కొనసాగుతున్నారు. అదే పద్ధతిని మహారాష్ట్రలో అమలు చేయాలని శివసేన డిమాండ్ చేస్తోంది. కానీ బీజేపీ 132 అసెంబ్లీ సీట్లు సాధించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పోస్టు.. కమలనాథులే దక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది. ఇలా ఇరు పార్టీల మధ్య తర్జన భర్జనతో పంచాయితీ ఎటు తెగకుండా నాన్చుడి సాగుతోంది. మరోవైపు అలకతో షిండే తన సొంతూరు వెళ్లిపోయారు. సతారా జిల్లాలోని తన స్వగ్రామమైన దేర్‌కు వెళ్లారు.ఇదిలా ఉంటే ఈ అర్ధరాత్రి మహారాష్ట్ర ముఖ్యమంత్రి పేరును ప్రకటించవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు శివసేన నేత సంజయ్ శిర్సత్ అన్నారు. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేది ప్రధాని మోడీ, అమిత్ షా నిర్ణయించారని%ొ% ఈరోజు అర్ధరాత్రిలోగా సీఎం పేరు ప్రకటిస్తారని పేర్కొన్నారు. డిసెంబరు 2న ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు.

## 10వ తరగతి పరీక్ష విధానంలో మార్పులు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వుల్లో సవరణలు



శాసనసభ / హైదరాబాద్ : పదో తరగతి పరీక్ష విధానంలో మార్పులు చేస్తూ నిన్న జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం సవరణలు చేసింది. 100 మార్కులతో ఎక్స్‌టర్నల్ ఎగ్జామ్ విధానంను వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుండి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటి వరకూ 80 మార్కులకే పేపర్ ఉండేది.. 20 మార్కులతో ఇంటర్నల్ ఎగ్జామ్ ఉండేది. కాగా.. ఆ పద్ధతిని విద్యాశాఖ ఎత్తేయాలని నిర్ణయం తీసుకుంది విద్యాశాఖ. గత కొన్ని సంవత్సరాలుగా గ్రేడింగ్ పద్ధతిలో రిజల్ట్స్ వచ్చాయి. తాజాగా గ్రేడింగ్ సిస్టమ్ ను ఎత్తివేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్నల్ మార్కుల్లో అక్రమాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు రావడంతో విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

## శాలిబండ పోలీస్ స్టేషన్‌కు జాతీయ స్థాయి గుర్తింపు.. డీజీపీ అభినందనలు




శాసనసభ / హైదరాబాద్ : శాలిబండ పోలీస్ స్టేషన్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చినందుకు తెలంగాణ డీజీపీ జితేందర్ అభినందనలు తెలిపారు. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం, శాలిబండ పోలీస్ స్టేషన్ దేశంలోని 8వ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా ఎంపికయ్యింది.ఈ ఘనతను భువనేశ్వర్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక డీజీపీ/ఐజీపీ కాన్ఫరెన్స్‌లో ప్రకటించారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థకు ఈ గుర్తింపు మరింత ప్రతిష్టను తీసుకొచ్చింది.ఈ సందర్భంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ అనంద్‌ను, శాలిబండ పోలీస్ స్టేషన్ బృందానికి డీజీపీ జితేందర్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. "ఈ రోజు డీజీపీ/ఐజీపీ కాన్ఫరెన్స్‌లో శాలిబండ పోలీస్ స్టేషన్, దేశంలో 8వ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా ప్రకటించబడింది. హైదరాబాద్ సీపీ మరియు బృందానికి హృదయపూర్వక అభినందనలు. అందరికీ అభినందనలు." తెలిపారు. ఈ గుర్తింపు తెలంగాణ పోలీస్ విభాగం యొక్క నిబద్ధత, నైపుణ్యం, సృజనాత్మక పోలీసింగ్ విధానాలకు నిదర్శనమని డీజీపీ స్పష్టంగా తెలియజేశారు. తెలంగాణ పోలీసులు ప్రజల భద్రత, సమర్థవంతమైన చట్ట అమలు, ఆదర్శప్రాయమైన సేవలు అందించడంలో తమ అంకితభావాన్ని నిరూపించుకుంటున్నారని ఈ జాతీయ పురస్కారం తెలియజేస్తుంది.

# హాస్టల్స్‌లోకి బిర్యానీలు, చిరుతిళ్లు తీసుకురావొద్దు.. కీలక సూచనలు

శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ గురుకులాలు, వసతిగృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలతో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి..మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అయితే ఫుడ్‌పాయిజన్, ఆహారంలో నాణ్యత లోపాల ఘటనలతో.. సంక్షేమశాఖలు, గురుకుల సొసైటీలు అప్రమత్తం అయ్యాయి.. ఈ మేరకు కొన్ని ముఖ్యమైన సూచలు చేశారు.కొన్నేళ్లుగా విద్యాలయాలు, వసతి గృహాల్లోకి బయట వండి తీసుకువచ్చిన ఆహారాన్ని అనుమతించని సంగతి తెలిసిందే. ఈ నిషేధాన్ని మరింత కఠినంగా అమలు చేయాలని వార్డెన్లు, గురుకులాల ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవలి ఘటనల తర్వాత సంక్షేమశాఖల ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు.. అన్ని జిల్లాల సంక్షేమాధికారులు, గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్తలు, ప్రిన్సిపాళ్లతో సమీక్ష చేస్తున్నారు. ఈ మేరకు కొన్ని కీలకమైన సూచనల్ని చేశారు.పిల్లల కోసం తల్లిదండ్రులు బిర్యానీలు, ఇతర చిరుతిళు తీసుకొస్తే.. వాటిని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించవద్దని సూచించారు. ఉదయం వండిన ఆహారం మధ్యాహ్నం.. మధ్యాహ్నం వండిన భోజనాన్ని పోపు చేసి సాయంత్రం వడ్డించినట్లు తేలితే చర్యలు తప్పవని చెప్పారు. ప్రతి రోజూ




విద్యార్థులకు వేడి టిఫిన్, భోజనం అందించాలని.. వడ్డించేందుకు రెండు నుంచి మూడు గంటల ముందు మాత్రమే వంట ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అంతేకాదు రాత్రి భోజనం 6-7 గంటల మధ్య వేడిగా వడ్డించి పూర్తిచేయాలన్నారు.హాస్టల్స్ ప్రత్యేక అధికారులు రోజు లేదా రెండురోజులకోసారి గురుకులాలు, వసతిగృహాల్లో ఆహార వస్తువుల నిల్వ, వంటపై తనిఖీ చేయాలని సూచించారు. అలాగే స్టూడెంట్స్ మెస్ కమిటీలు ఏర్పాటు చేసి.. వాటి ఆధ్వర్యంలో మెనూ నిర్ణయించడంతో పాటుగా.. తప్పనిసరిగా ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలి అన్నారు. అంతేకాదు పిల్లల ఫిర్యాదులు పరిశీలించి పరిష్కరించాలని.. హాస్టల్స్‌లో ఆహారం నిల్వకు అవసరమైన డబ్బాలు, ఇతర సామగ్రి అందుబాటులో లేకుంటే వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.కాంట్రాక్టర్ల నుంచి అందిన పప్పుదినుసులపై ఐఎస్ఐ మార్కును కచ్చితంగా పరిశీలించాలని ఆదేవించారు. సరకులు నిల్వ ఉంచే గదిలో ఫంగస్, ఎలుకలు, పురుగులు లేకుండా చూసుకోవాలని.. పౌరసరఫరాల శాఖ నుంచి వచ్చే బియ్యాన్ని పరిశీలించాలని సూచనలు చేశారు. వంట మనుషులు నిపుణులై ఉండాలని.. వారు కూడా కచ్చితంగా ఆప్రాన్, క్యాప్ ధరించాలని.. టైంటేబుల్ ప్రకారం ఆహారం వడ్డించడంతో పాటు విద్యార్థులతో కలిసి అక్కడి ప్రిన్సిపల్, వార్డెన్ భోజనం చేయాలి అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ గురుకులాలు, వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎవరైనా ఈ విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే ఉద్యోగాల నుంచి తొలగించేందుకూ వెనుకాడబోమన్నారు. అంతేకాదు ప్రభుత్వం తాజాగా ఆహార భద్రత కమిటీలను నియమించింది. ఈ కమిటీలో ప్రధానోపాధ్యాయుడు లేదా ప్రిన్సిపల్ లేదా వార్డెన్‌తో పాటు, అక్కడ పనిచేస్తున్న మరో ఇద్దరు సిబ్బంది సభ్యులుగా ఉంటారు.

# పైలట్ మృతిపై సృష్టి తులి మేనమామ సంచలన వ్యాఖ్యలు



శాసనసభ / హైదరాబాద్ : ఎయిరిండియా మహిళా పైలట్ సృష్టి తులి మృతిపై మేనమామ వివేక్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సృష్టి తులి ఆత్మహత్య చేసుకోలేదని.. ప్రీ ప్లాన్డ్ మర్డర్ అని ఆరోపించారు.రాత్రి 11:30కి సృష్టి తులి తమతో మాట్లాడిందని.. అప్పుడు ఆమె చాలా ఉల్లాసంగా ఉందని.. ఎలాంటి ఆందోళన కనిపించలేదని చెప్పుకొచ్చారు. అలాంటిది కొద్దిసేపటికే ఎలా చనిపోతుందని.. కచ్చితంగా ఇది హత్యేనని పేర్కొన్నారు. 1971 యుద్ధంలో చనిపోయిన తన తాత ద్వారా ప్రేరణ పొంది.. పైలట్‌గా ఎంపికైందని తెలిపారు. పైలట్ యూనిఫాం ధరించాలన్న కలను సాకారం చేసిందని గుర్తుచేశారు. సోమవారం సీసీటీవీ ఫుటేజీలో సృష్టి తులి సంతోషంగా ఉన్నట్లు కనిపించింది. ప్రియుడు ఆదిత్యతో కలిసి సంతోషంగానే ఉంది. అంత బాగా మాట్లాడిన సృష్టి.. 15-20 నిమిషాల్లో ఎలా చనిపోతుందని వివేక్ ప్రశ్నించారు. ప్రియుడు ఆదిత్యే చంపేశాడని ఆరోపించారు. పైలట్ శిక్షణ పొందే సమయంలో చాలా దృఢంగా ఉందని.. భయపడే స్వభావం లేదన్నారు. అలాంటిది ఎలా ఆత్మహత్య చేసుకుంటుందని వ్యాఖ్యానించారు. చంపేసి.. ఆత్మహత్యగా చిత్రీకరించారని వివేక్ తెలిపారు. అసలేం జరిగిందంటే..సోమవారం ముంబైలోని మారోల్ ప్రాంతంలో ఉన్న అద్దె ఇంటిలో సృష్టి తులి-ఆదిత్య మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కొద్ది రోజులు తనతోనే ఉండాలంటూ పండిట్‌ను సృష్టి తులి కోరింది. అయితే అందుకు అతడు నిరాకరించాడు. ఇలా ఇద్దరి మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. దీంతో ఆదిత్య కారులో ఢిల్లీకి బయల్దేరి వెళ్లిపోయాడు. సృష్టి తులి.. ఆదిత్యకు వీడియో కాల్ చేసి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. వీడియో కాల్‌లో ఉరి తాడు చూపించినా.. ఆదిత్య మనసు మార్చుకోలేదు. కానీ అంతలోనే ఆమె చేయాల్సిన పని చేసేసింది. ఈ ఘటనతో కంగారు పడ్డ ఆదిత్య.. తిరిగి ఇంటికి వచ్చేసరికి డోర్ వేసి ఉంది. అయితే ఆదిత్య.. మరో మహిళా పైలట్ సాయంతో డోర్ ఓపెన్ చేసి చూడగా.. మెడకు కేబుల్ వైర్ చుట్టుకుని ఉంది. వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించినా ప్రయోజనం లేకుండా పోయింది. పైలట్ చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులకు ఆదిత్య ఫోన్ చేసి సమాచారం అందించాడు. అయితే సృష్టి తులి మరణవార్త తెలిసి షాక్ అయ్యారు.ఇదిలా ఉంటే సృష్టి తులితో ఆదిత్య చేసిన చాటింగ్‌ను తొలగించాడు.తులి ఆత్మహత్యకు ప్రేరేపించినట్లుగా ఆరోపణలు రావడంతో చాటింగ్‌ను పోలీసులు రికవరీ చేస్తున్నారు. ఆత్మహత్య చేసుకుంటే తాను కూడా సూసైడ్ చేసుకుంటానని ఆదిత్య.. తులిని హెచ్చరించినట్లుగా పోలీసులు గుర్తించారు. కానీ ఆమె అన్నంత పనే చేసింది. ఆదిత్య ఫోన్‌ను పోలీసులు ఫోరెన్సిక్ నిపుణులకు పంపించారు. తులి మరణానికి ముందు ఇద్దరి మధ్య దాదాపు 10-11 ఫోన్ కాల్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా సృష్టి ఫోన్‌లో చాలా మిస్డ్ కాల్స్ ఉన్నాయి. అవి ఎవరు చేశారన్నది తెలియాల్సి ఉంది. ఇక సృష్టి ఆత్మహత్య చేసుకోకుండా ఉండేందుకు ఆదిత్య పదే పదే ఫోన్ చేసినట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే సృష్టి ఎలాంటి సూసైడ్ నోట్ రాయకుండానే ప్రాణాలు తీసుకుంది.మరోవైపు సృష్టి ఆత్మహత్యకు 15 నిమిషాల ముందే తల్లి, అత్తతో ఉల్లాసంగా మాట్లాడింది. ఆమెలో ఎలాంటి ఆందోళన కనిపించలేదు. అయితే ఆదిత్య వేధింపులు కారణంగానే సృష్టి చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. రెండేళ్ల క్రితం ఢిల్లీలో పైలట్ శిక్షణ కేంద్రంలో మొదలైన స్నేహం.. ప్రేమగా మారి బంధాన్ని కొనసాగిస్తున్నారు. అయితే మొదటి నుంచి కూడా ఆదిత్య.. సృష్టిని వేధిస్తున్నాడని.. ఈ ఏడాది మార్చిలో గురుగ్రామ్‌లో పార్టీలో సృష్టి నాన్ వెజ్ తిన్నాదని విపరీతంగా దుర్భాషలాడాడని.. అంతేకాకుండా మార్గమధ్యలో కారులోంచి దింపేసి వెళ్లిపోయాడని.. ఒంటరిగా ఇంటికెళ్లిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.బహిరంగంగానే సృష్టిని అవమానించే వాడని వాపోయారు. ఓ రోజు అయితే సృష్టి మీద కోపంతో మరో వాహనాన్ని ఢీకొట్టాడని గుర్తుచేశారు. ఇక దీపావళికి సృష్టి తులి అకౌంట్ నుంచి రూ.65,000 ఆదిత్య ట్రాన్స్‌ఫర్ చేసుకున్నాడని చెప్పుకొచ్చారు. సృష్టి పైలట్‌గా ఎంపికవ్వడం.. అతడు సెలెక్ట్ కాకపోవడంతో అప్పటినుంచి సృష్టిపై అసూయ పడుతూనే ఉన్నాడని బాధిత కుటుంబం కన్నీటిపర్యంతం అయింది.

## తెలంగాణ కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ.. కేంద్రం కీలక ఆదేశాలు



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణకు నరేంద్ర మోదీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించింది. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా మరో హామీని కేంద్ర ప్రభుత్వం నెరవేర్చింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్టు రైల్వే శాఖ ప్రకటించింది.ప్రస్తుతం కాజీపేటలో ఉన్న ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ కేంద్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. అప్‌గ్రేడ్ చేయాలని గతేడాది జులై 5వ తేదీన దక్షిణ మధ్య రైల్వే జీఎంకి రైల్వే బోర్డు లేఖ కూడా పంపించింది. అప్‌గ్రేడ్ చేసిన యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌లు తయారు చేసేందుకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఈ ఏడాది సెప్టెంబరు 9న రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది.ఈ క్రమంలోనే.. కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌ల తయారీకి సౌకర్యాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని రైల్వే బోర్డు సూచించింది. విభజన హామీల అమలుపై తెలంగాణ అధికారులు, కేంద్ర అధికారులతో హెూం శాఖ నిర్వహించిన భేటీలో ఈ విషయాన్ని వెల్లడించింది.అయితే.. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. అనేది ఓరుగల్లు ప్రజల ఎన్నో ఏళ్ల కల. 2014లో రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ కోచ్ ఫ్యాక్టరీ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 150 ఎకరాల స్థలాన్ని కేటాయించింది కూడా. అయితే 2017లో దేశంలో ఎక్కడ కూడా కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయటం ఆ సమయంలో చర్చనీయాంశంగా మారింది. దీనికి విరుద్ధంగా 2018 ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని లాతూర్‌లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రూ.625 కోట్ల బడ్జెట్‌ను కేటాయించటంతో.. తెలంగాణలో కూడా కోచ్ ఫ్యాక్టరీ చేయాల్సిందేనని.. ఒత్తిడి పెరిగంది.ఈ క్రమంలోనే.. 2023 జూలై 8న కాజీపేటలో 160 ఎకరాల్లో రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారు. 2025లోగా పూర్తయ్యేలా రూ.521 కోట్లతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ రైల్వే వ్యాగన్ పనులు జరుగుతున్నాయి. కాగా.. ఇప్పుడు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయటంతో సుమారు 60 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందని అంచనా వేస్తున్నారు.

## కాటసానికి మంత్రి జనార్దన్ రెడ్డి సవాల్..



శాసనసభ / హైదరాబాద్: బనగానపల్లె జుర్రేరు వాగు ఆధునీకరణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి%ొ% కాటసాని రామిరెడ్డికి సవాల్ విసిరిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.కాటసాని తన అనుచరుని ఫంక్షన్ హాల్ కోసమే జుర్రేరు వాగు ఆక్రమించి వాకింగ్ ట్రాక్ నిర్మించారని ఆరోపించారు.. అక్రమ నిర్మాణాలన్నీ కచ్చితంగా తొలగిస్తాం, ఆక్రమణదారులకు శిక్ష తప్పదని హెచ్చరించారు.. నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణ నడి బొడ్డున ఉన్న జుర్రేరు వాగు ఆధునీకరణకు సంబంధించి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు, మొదటి విడతలో, రూ 20 లక్షల వ్యయం తో 2.75 కి మీ, మేరకు జుర్రేరు వాగు ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు.జుర్రేరు వాగు ఆధునీకరణ పనుల్లో భాగంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భారీ జేసీబీ యంత్రాన్ని నడిపి వాగులోని ముళ్ళ పొదలు తొలగించారు, ఎందుకు సంబంధించి సంబంధిత అధికారులకు మంత్రి పలు ఆదేశాలను సూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ , మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి సవాల్ విసిరారు.. కాటసాని రామిరెడ్డి గతంలో ఎలాంటి అనుమతులు లేకుండా, వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నానని ప్రజలకు చెప్పి తన అనుచరుడి ఫంక్షన్ హాల్ కు రహదారి నిర్మించాడని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఓట్లు దండు కునేందుకు, కాటసాని రామిరెడ్డి జుర్రేరు వాగులో ఇష్టానుసారం గా అనుచరులతో దురాక్రమణలు చేపించాడని దీంతో వాగు మొత్తం, కుంచించుకొని పోయిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. కాటసాని రామిరెడ్డి ప్రోత్సాహంతో గతం లో జుర్రేరు వాగు ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. జుర్రేరు వాగులో అక్రమంగా నిర్మించిన ఇల్లు షెడ్లు అన్ని తొలగిస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో కాటసాని రామిరెడ్డి తాను జుర్రేరు వాగు ఆక్రమించు కున్నానని తనపై అనేక ఆరోపణలు చేశాడని, కాటసాని అప్పట్లో అధికారంలో ఉన్నా కూడా తనపై చేసిన ఆరోపణలను నిరూపించుకో లేక పోయాడని ఈ సందర్భంగా మంత్రి విష జనార్దన్ రెడ్డి గుర్తు చేశారు.. జుర్రేరువాగు ఆక్రమణలకు పాల్పడిన వారిని ఎవరిని ఉపేక్షించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. మరోవైపు.. బనగానపల్లె లో ప్లాస్టిక్ వాడకం నియంత్రణకు ప్రజలందరూ సహకరిస్తే ఆదర్శవంతంగా తీర్చిదిద్దు తానన్నారు పట్టణంలో ప్లాస్టిక్ వాడ సంచులు వద్దని ప్రజలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రజలకు సూచించారు. వ్యర్థ పదార్థాలన్నీ జుర్రేరు వాగులో వేయడం వల్ల వాగు కలుషితమై పోయి దుర్గంధం వస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకున్నట్లే జుర్రేరు వాగును కూడా పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శాసనసభ

శనివారం 30 నవంబర్ - 2024

# గురుకుల సిబ్బందిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం



**శాసనసభ / హైదరాబాద్ :** గురుకుల సిబ్బందిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా మునుగోడు పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల వసతి గృహాల ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో అన్నం, కూరలు, సాంబారు పెరుగు నాసిరకంగా ఉన్నాయంటూ అధికారులపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మెస్ చార్జీలు పెంచినప్పటికీ భోజనంలో నాణ్యత లేదంటూ ఏజెన్సీ నిర్వాహకులపై సీరియస్ అయ్యారు.

# సీఎం ఎంపిక మరింత ఆలస్యం కానుందా? కారణమిదేనా..!

బీజేపీ సొంతంగా 132 సీట్లు దక్కించుకుంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. కానీ పొత్తు ధర్మం కారణంగా సమస్య కొలిక్కి రావడం లేదు. ఇంకో వైపు జారండ్‌లో మాత్రం హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణస్వీకారం చేసేశారు. మహారాష్ట్ర పంచాయితీ మాత్రం సస్పెన్స్ థిల్లర్‌గా సాగుతోంది. ఇక శుక్రవారం ముంబైలో మహాయుతి కూటమి సమావేశం జరగాల్సి ఉండగా.. హఠాత్తుగా రద్దైంది. దీంతో సీఎం ఎంపిక మరింత ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. గురువారం సాయంత్రం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. దేవేంద్ర ఫడ్నవిస్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌తో వేర్వేరుగా సమావేశమై అర్ధరాత్రి వరకు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అయితే బీజేపీ వ్యక్తి ముఖ్యమంత్రిగాను, శివసేన, ఎన్సీపీ నుంచి డిప్యూటీ సీఎంలు ఉండేలా ప్రతిపాదన వచ్చినట్లుగా సమాచారం. అలాగే బీజేపీకి 22, శివసేనకు 12, ఎన్సీపీకి 9 మంత్రిత్వ శాఖలు దక్కనున్నాయి. అయితే ఈ ప్రతిపాదనకు షిండే మొగ్గు చూపలేదని తెలుస్తోంది. తన కుమారుడి భవిష్యత్‌ను పరిష్కరించాలని షిండే పట్టుబట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా కీలకమైన హోంశాఖతో పాటు అర్బన్ డెవలప్‌మెంట్, పబ్లిక్ వర్క్స్ మరియు మరికొన్ని కీలక పోర్ట్‌ఫోలియోలను శివసేన అడుగుతుంది. అయితే హోం శాఖను మాత్రం వదులుకోవడానికి బీజేపీ సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఈ విషయంలో మహాయుతిలో తర్జన భర్జన జరుగుతోంది. ఇదిలా ఉంటే రెండ్రోజులు బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఏదొక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అనంతరం డిసెంబర్ 2 గానీ, లేదంటే డిసెంబర్ 5న గానీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం ఉంటుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇక డిప్యూటీ సీఎం పోస్టు తీసుకోవాలంటూ షిండేను ఒప్పిస్తున్నారు. కానీ ఆయన పై నుంచి మెట్టు దిగేందుకు మనసు అంగీకారంగా లేనట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41, ఉద్ధవ్ థాక్రే పార్టీ 20, కాంగ్రెస్ 16, శరద్ పవార్ పార్టీ 10 సీట్లు గెలుచుకున్నాయి. మహారాష్ట్ర ప్రభుత్వం కాలం ఇప్పటికే ముగిసింది. కానీ కొత్త ప్రభుత్వం ఇంకా ఏర్పడలేదు. అయితే రాష్ట్రపతి పాలన వస్తుందంటూ వస్తున్న వార్తలను కొట్టిపారేశారు. త్వరలోనే మహాయుతి ప్రభుత్వం ఏర్పడుతుందని బీజేపీ పెద్దలు అంటున్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ సంచలన ఆరోపణలు

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు. **అందుకే కేటీఆర్ పదేపదే జైలుకు పోతా అంటున్నాడు :** కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.

# రేవంత్ రెడ్డికి గ్రామాల్లోకి వెళ్లి ఏడాది పాలనపై తెలుసుకునే దమ్ముందా?

తన ఏడాది పాలనపై రేవంత్ రెడ్డి ప్రతి గ్రామానికి, బస్తీకి, తండాకు వెళ్లి తెలుసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలా వెళ్లి తెలుసుకునే దమ్ముందా? అని సవాల్ చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్నారు. గురుకులాల్లోని విద్యార్థులు కూడా మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం పరిస్థితి ఇది అన్నారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సమితికి కరీంనగర్ జన్మస్థలమని, ఆ తర్వాత కూడా తమ పార్టీకి కరీంనగర్ పునర్జన్మ ఇచ్చిందన్నారు. పదవీ త్యాగంతో పార్టీని ప్రారంభించి... ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. 1969లో తెలంగాణ కోసం 370 మంది అమరులయ్యారని, వారి సాక్షిగా బీఆర్ఎస్ (టీఆర్ఎస్) మొదటిసారి ఎన్నికల్లో సీట్లు గెలుచుకుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి ఎనలేనిదన్నారు. కేసీఆర్ పదవుల కోసం ఆశించకుండా తెలంగాణ కోసమే ఉద్యమించారన్నారు. కేసీఆర్ అనేది సాధారణ పేరు కాదని... తెలంగాణ పోరు అని అభివర్ణించారు. ఉద్యమంలో అడ్రస్ లేనివాళ్లు ఇప్పుడు తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యమకారుల పైకి తుపాకి ఎక్కుపెట్టిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే అడుక్కుతినేవాళ్లమన్నట్లుగా మాట్లాడటం సరికాదన్నారు. తెలంగాణలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మరోసారి పోరుబాట పట్టాల్సి వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి వద్ద ఇప్పుడు అధికారం ఉందని, కానీ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్, గులాబీ జెండాకే ఉందన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ చరిత్రలో కేసీఆర్ హిమాలయ పర్వతమంత ఎత్తులో ఉంటే కాంగ్రెస్ ఆయన కాలి గోటికి కూడా సరిపోదన్నారు.

# 4 కాళ్లతో పుట్టిన శిశువు.. 8 గంటల పాటు ఆపరేషన్.. పరిస్థితి ఎలా ఉందంటే?



**శాసనసభ / హైదరాబాద్ :** ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ ఓ శిశువు నాలుగు కాళ్లు, వెన్నెముక పైభాగంలో భారీ వాపుతో జన్మించింది. తమ బిడ్డకు వికృతమైన పరిస్థితి దాపురించడంతో తల్లిదండ్రులు ఆవేదన చెందారు. మగ బిడ్డను 6 మార్చి 2024న రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కి తీసుకొచ్చారు. ఇక్కడ పీడియాట్రిక్ సర్జరీ ఓపీడీలో అడ్మిట్ చేశారు. పీడియాట్రిక్ సర్జరీ విభాగం అధిపతి, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొ. సత్యశ్రీ చిన్నారికి రెండు కాళ్లు మామూలుగానే ఉన్నాయని గుర్తించారు. మిగతా రెండు కాళ్లు అసాధారణ స్థితిలో ఉన్నాయని తెలిపారు. అంతే కాకుండా చిన్నారి వెన్నుముకపై పెద్దగా వాపు రావడం, ఒక్క కిడ్నీ మాత్రమే ఉందని వివరించారు. పీడియాట్రిక్ సర్జరీ విభాగానికి చెందిన డాక్టర్ ఇనోనో యోషు శస్త్రచికిత్స కోసం శిశువుని క్షుణ్ణంగా పరీక్షించి ఆపరేషన్‌కు సిద్ధం చేశారు. ఈ శస్త్రచికిత్స 8 గంటల పాటు కొనసాగింది. వెన్నుముకపై పెద్దగా వాపు, ఒక్క కిడ్నీ మాత్రమే ఉండటంతో సర్జరీ చాలా క్లిష్టంగా మారింది. ఎట్టకేలకు ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఇందులో వివిధ విభాగాల వైద్యులు సహకరించారు. మూడు వారాల పాటు శిశువును అబ్జర్వేషన్‌లో ఉంచారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ. మీనూ సింగ్ సర్జరీ చేసిన వైద్యుల బృందాన్ని ప్రశంసించారు. ఇది ఒక పెద్ద అచీవ్‌మెంట్ అని కొనియాడారు. ఈ సర్జరీలో పీడియాట్రిక్ సర్జరీ, పీడియాట్రిక్ డిపార్ట్‌మెంట్, ఆర్థోపెడిక్, ప్లాస్టిక్ సర్జరీ, న్యూరో సర్జరీ, ఇంటర్వెన్షన్ రేడియాలజీ, అనస్థీషియా టీమ్‌ల వైద్యులు పాల్గొన్నారు.

# అనే పార్టీకి జన్మనిచ్చిన పురిటి గడ్డ కరీంనగర్



**శాసనసభ / హైదరాబాద్ :** TRS అనే పార్టీకి జన్మనిచ్చిన పురిటి గడ్డ కరీంనగర్ అని KTR కొనియాడారు. 'కరీంనగర్ లో జరిగిన సింహ గర్జన ద్వారానే కేసీఆర్ దేశానికి పరిచయమ్యారు. MP ఎన్నికల్లో 2 లక్షల మెజార్టీ ఇచ్చి TRSను గెలిపించారు. 2009 ఎన్నికల్లో BRS ఓడిపోయిందన్నప్పుడు చాలా మంది అవమానకరంగా మాట్లాడారు. కానీ కేసీఆర్ కరీంనగర్ వేదికగా నా శవయాత్రనో.. తెలంగాణ జైత్రయాత్రనో అంటూ గర్జించారు. కరీంనగర్ ప్రజల పోరాట స్ఫూర్తి లేకుంటే తెలంగాణ సిద్ధించేదో లేదో తెలియదు' అని వ్యాఖ్యానించారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో వారికే తొలి ప్రాధాన్యం - అదనపు గదులకు అనుమతి

ఇందిరమ్మ ఇళ్ల విషయమై గ్రామకార్యదర్శితో పాటు మండలస్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు తగినటువంటి సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్‌లో లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. శాఖాపరంగా కూడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వవద్దన్నారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏ పరిధిలో ప్రత్యేక కోటా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనపు గదులు నిర్మించుకోవడా నికి లబ్ధిదారులు ఆసక్తి కనబరిస్తే అనుమతించాలన్నారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని గృహ నిర్మాణ శాఖ నియమించుకోవాలని సూచించారు.

# జైలుకెళ్లిన వారు సీఎం అవుతారన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన కవిత!

సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. దీనికి కవిత స్పందిస్తూ... కాంట్రవర్సీ కోసం మాట్లాడటం... ప్రజలను ఎంటర్‌టైన్ చేయడం ముఖ్యమంత్రి పని కాదని గుర్తించాలన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతోందని, కానీ రేవంత్ రెడ్డి ప్రతి ప్రసంగంలో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే వాటి గురించి మాత్రం ఆయన మాట్లాడటం లేదన్నారు. కాంట్రవర్సీ ప్రకటనల కంటే పరిపాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. బీఆర్ఎస్ పోరాటం వల్ల లగచర్ల పరిశ్రమను, ఇథనాల్ పరిశ్రమను రద్దు చేసుకున్నారని, అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను వెనక్కి ఇచ్చారని... ఇలా తాము ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామన్నారు. ప్రభుత్వానికి ఏడాది అవకాశం ఇవ్వాలని కేసీఆర్ చెప్పడంతో తాము ఆగిపోయామని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడతూనే ఉంటామన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలన్నీ వెనక్కి తీసుకునేలా చేస్తామన్నారు. **జైలు జీవితం చిన్న గ్యాప్ :** రాజకీయాల్లో తన జైలు జీవితం చిన్న గ్యాప్ మాత్రమేనని... అక్రమ కేసులు పెట్టినంత మాత్రాన వెనక్కి తగ్గేది లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమెను టీవీ9 ఛానల్ పలకరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ప్రతి అంశంపై నేతలు స్పందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రజల అవసరాలను బట్టి వివిధ అంశాలపై స్పందిస్తామన్నారు. తనపై అక్రమంగా కుట్రపూరితంగా పెట్టిన కేసు అని, అది తన రాజకీయ జీవితంలో చీకటి రోజు అన్నారు. అది "జస్ట్ పాజ్ మాత్రమే" అన్నారు. ఇలాంటి కుట్రలను అధిగమిస్తామన్నారు. రాజకీయ కుటుంబం నుంచి, ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చామని కాబట్టి ప్రజా సమస్యలపై మాట్లాడుతూనే ఉంటామన్నారు. బీసీ కులగణన గురించి మాట్లాడుతున్న తనను టార్గెట్ చేస్తున్నారంటే తనను చూసి అవతలి వారు భయపడుతున్నట్లే అన్నారు. మనకు రాజకీయాల కంటే ప్రజలు ముఖ్యమన్నారు. తాను మాట్లాడితే పదిమందికి ఉపయోగపడుతుందంటే అందుకు సిద్ధమే అన్నారు. తెలంగాణలో ఇప్పుడు పదిరోజులకో పసిబిడ్డ ప్రాణం కోల్పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అంశాలపై స్పందిస్తామన్నారు.

# మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం అందించనుంది

రక్షణ రంగం, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాటును అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తికి ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీపై అత్యాధునిక శిక్షణలో ఇజ్రాయెల్ మద్దతు కావాలని కోరారు. వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికతతో తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇజ్రాయెల్ నుంచి పరిశ్రమలు పెట్టేందుకు ఏ సంస్థ ముందుకొచ్చినా నైపుణ్యం కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉంటాయన్నారు. నూతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే తెలంగాణ నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

## ఒకరిపై ఒకరం విమర్శలు చేసుకుంటుంటే గెలుస్తామా?: మహారాష్ట్రలో ఓటమిపై ఖర్గే కీలక వ్యాఖ్యలు

హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలను అందుకోలేని రీతిలో ఉన్న పనితీరే పార్టీకి పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో పార్టీని దెబ్బతీశాయన్నారు. ఈ విషయంలో క్రమశిక్షణ అవసరమని అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులపై మనం ఎలా పోరాడగలమన్నారు. కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాల్సి ఉందన్నారు. పార్టీలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అందరం ఐక్యంగా ఉండాలని... ఇదే మన ఆయుధం అవుతుందన్నారు. పార్టీ విజయమే తన గెలుపు అని ప్రతి ఒక్కరూ భావించాలన్నారు. పార్టీ బలంపై మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలని వ్యాఖ్యానించారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నూతనోత్సాహంతో పునరాగమనం చేసిందని, కానీ తర్వాత వచ్చిన మూడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం ఆశించిన విధంగా లేవన్నారు. నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ఇండియా కూటమి పార్టీలు రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయని, కానీ పనితీరు మాత్రం ఆశించిన విధంగా లేదన్నారు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారుతోందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలన్నారు. ఈవీఎంలు ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహాలను మార్చుకోవాల్సి ఉందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజల అజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యమన్నారు.

## సోనియా గాంధీ పట్ల తెలంగాణలోని అన్ని పార్టీలు కృతజ్ఞతతో ఉండాలి: పొన్నం ప్రభాకర్

దశాబ్దాల కల అయిన తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పట్ల రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కృతజ్ఞతతో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హన్మకొండ జిల్లాలోని కొత్తకొండ వీరభద్రస్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ఇవ్వాలనే దృఢసంకల్పం సోనియా గాంధీకి లేకుంటే రాష్ట్రం వచ్చేదా అని ఈరోజు దీక్షా దివస్ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఆలోచించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు జరిగాయని, ఎంతోమంది బలిదానం చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యయుతంగా ఆరోజు పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పెట్టినట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పాటును కించపరుస్తూ ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యలు చేశారని, దీనిని రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు ఖండించడం లేదో చెప్పాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని హాస్టళ్లలో ఆహారం కలుషితం కాకుండా చూసేందుకు ఫుడ్ సేఫ్టీ కమిటీ వేసినట్లు తెలిపారు.

## రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం ముహూర్తం ఇదే: కేసీఆర్ దీక్షపై కోమటిరెడ్డి సంచలనం

ఇక, తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన దీక్ష గురించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌ది నకిలీ దీక్ష అంటూ వ్యాఖ్యలు చేశారు. బూస్ట్ తాగుతూ.. సెలైన్లు, విటమిన్స్ తింటూ దీక్ష చేసి పెద్ద త్యాగం చేసినట్లు సీన్ క్రియేట్ చేస్తున్నారు. కానిస్టేబుల్ కిష్టయ్యది, శ్రీకాంతాచారిది నిజమైన త్యాగమని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఏర్పాటు సోనియా గాంధీ నిర్ణయంతోనే జరిగిందని చెప్పారు. తాను నల్గొండ చౌరస్తాలో 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసినట్లు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అయితే, కేసీఆర్‌లా ఎప్పుడు ప్రచారం చేసుకోలేదన్నారు. మూడేళ్లు మంత్రి పదవి ఉండగానే తాను రాజీనామా చేసినట్లు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. మరోవైపు, కేసీఆర్ దీక్షపై మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు కూడా తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ చేసింది ఫేక్ దీక్ష అని అన్నారు. దీక్ష సమయంలో కేసీఆర్ జ్యూస్, మెడిసిన్ తీసుకున్నారని చెప్పారు. కేసీఆర్ ఫ్లూయిడ్స్ తీసుకుంటున్నాడని అప్పుడే మీడియాకు చెప్పానని అన్నారు. హరీశ్ రావు చస్తానంటూ బెదిరించి పెట్రోల్ తెచ్చుకున్నారని.. కానీ, అగ్గిపెట్టె లేదని ఆగిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఉద్యమకారులను రెచ్చగొట్టి 1200 మంది ప్రాణాలు తీశారని మండిపడ్డారు. కేసీఆర్ దొంగ దీక్ష దివాస్ పై కమిటీ వేసి దర్యాప్తు జరపాలని రేవంత్ రెడ్డి సర్కారును డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతేగాక, చనిపోయిన 1200 మంది అమరవీరుల కుటుంబాలను గుర్తించి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## వెనక్కి తగ్గిన తెలంగాణ ప్రభుత్వం.. లగచర్ల భూసేకరణ నిలిపివేస్తూ ప్రకటన

లగచర్ల భూసేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. భూసేకరణ నిలిపివేస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటన తర్వాత అర్ధరాత్రి అరెస్టులు, పోలీసుల మోహరింపులతో పరిస్థితులు ఉద్రిక్తతకు దారితీసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బాధితులు అరెస్టులకు వ్యతిరేకంగా నిరసనకు దిగారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ ఆర్‌సీ) కూడా ఆశ్రయించారు. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్‌ఆర్‌సీ దీనిపై విచారణ చేపట్టింది. ఇలాంటి సమయంలో రేవంత్ సర్కార్ వెనక్కి తగ్గడం గమనార్హం.

## రాజీనామా చేయమంటే పారిపోయిన రేవంత్ రెడ్డిపై ఒక్క ఉద్యమ కేసైనా ఉందా?

2009లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటించి, ఆ తర్వాత వెనక్కి తీసుకుందని, దీంతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని గుర్తు చేశారు. ఆరోజు ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని తెలంగాణ ప్రజలు డిమాండ్ చేశారని... కానీ రేవంత్ రెడ్డి అప్పుడు రాజీనామా చేయకుండా పారిపోయాడని ఎద్దేవా చేశారు. ప్రస్తుత కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా రాజీనామా చేయలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ భాగస్వామ్యం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నంత గొప్పదన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన దీక్షా దివస్‌లో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డిపై తెలంగాణ ఉద్యమం కేసులు లేవని, కానీ ఓటుకు నోటు కేసు మాత్రం ఉందని ఎద్దేవా చేశారు. అలాంటి రేవంత్ రెడ్డి తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారా? అని మండిపడ్డారు. తెలంగాణలో రేవంత్ రెడ్డిపై మరకలు వెంటాడుతూనే ఉంటాయన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం సిద్దిపేటలో దీక్ష చేయని మనిషే లేడన్నారు. దుబ్బాక, గజ్వేల్‌లోనూ దీక్ష చేశారని గుర్తు చేసుకున్నారు.

# బల్లి కరిస్తే ఏం జరుగుతుంది? బల్లి పడిన ఆహారం తింటే ప్రమాదమా?

గోడమీద బల్లి మన శరీరంపై పడితే.. తాకితే చాలా మంది భయపడి పోతుంటారు. బల్లి విషపూరితమైన కూడా నమ్మకం ఉంది. అది మనపై పడినా లేదా తాకినా వెంటనే స్నానం చేయాలని పెద్దలు చెబుతుంటారు.అది కరిస్తే.. చాలా ప్రమాదమని.. చనిపోవచ్చని చెబుతుంటారు. బల్లి శరీరం నుంచి విషాన్ని విడుదల చేస్తుందని.. ఒక వేళ అది పడిన ఆహారం తింటే చాలా ప్రమాదమని భావిస్తుంటారు. వీటి గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం..



**బల్లి ఆహారంలో విషాన్ని వదులుతుందా?**

నిజానికి బల్లుల చుట్టూ చాలా అపోహలు ఉన్నాయి. అవి ఎదురైతే మంచిది కాదని, అపశకునమని అని కొందరు భావిస్తుంటారు. కొందరు మాత్రం లైట్ తీసుకుంటారు. ఆహారంలో బల్లి పడితే, అది విషపూరితం అవుతుందని కూడా చెబుతారు. కానీ.. బల్లి పడినంత మాత్రాన ఆహారం విషపూరితం కాదని.. నిజానికి బల్లుల్లో మనషులను చంపేంత విషం ఉండదట. పరిశోధనలు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. అయితే, ఒక్కోసారి బల్లి పడిన ఆహారాన్ని తీసుకుంటే వాంతులు, తలనొప్పి లాంటివి కలగొచ్చు. ఇవన్నీ అలర్జీ వల్లే వస్తాయి. ఈ లక్షణాలను మందులతో మనం తగ్గించుకోవచ్చు. ఈ విషయంలో మరింత లోతైన పరిశోధనలు జరగాల్సిన అవసరముంది.

**బల్లి కరిస్తే ఏం జరుగుతుంది?**

సాధారణంగా ఇళ్లలో కనిపించే బల్లులు విషపూరితమైనవి కావు. అలాగే వాటి చర్మం నుంచి బయటకు విషం రాదు. షపూరితమైనప్పటికీ, అవి ఎక్కువగా అడువుల్లో కనిపిస్తాయి. ఇళ్లల్లో మాత్రం కాదు. ఇళ్లల్లో కనిపించే బల్లులు సాధారణంగా కీటకాలను తినడం ద్వారా కడుపు నింపుకుంటాయి. వీటి వల్ల మనుషులకు ఎలాంటి ముప్పు ఉండదు. అయితే.. బల్లులు పరాన్నజీవులు. బ్యాక్టీరియాల్ని మోసుకెళ్లగలవు. దీంతో అవి సంక్రమణకు కారణమవుతాయి. బల్లుల మలం చాలా ప్రమాదం. ఆ మలాన్ని ఇంటి నుంచి నివారించాలి. ముఖ్యంగా బల్లి కాటు డేంజర్ అని గమనించాలి. అందుకే బల్లి కుడితే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. బల్లి కుడితే.. భయాందోళనలకు గురికాకుండా కొన్ని చికిత్సలు చేసుకోవాలి. కుట్టిన చోటును శుభ్రమైన నీటితో కడగాలి. సబ్బుతో క్లీన్ చేసుకోవాలి. సెప్టిక్ కాకుండా అందుబాటులో ఉన్న మందు అప్లై చేయండి. పై చికిత్సల తర్వాత కూడా కరిచిన ప్రాంతంలో వాపు, నొప్పి ఉంటే వైద్యుణ్ని సంప్రదించండం చాలా ఇంపార్టెంట్.

## శీతాకాలంలో జ్వరంతో ఇబ్బంది పడుతున్నారా? ఇదిగో హెూమ్ రెమెడీ

చలికాలంలో రోగనిరోధక పెరుగుతోంది. మారుతున్న వాతావరణంతో జలుబు, జ్వరం రావడం సాధారణ విషయం. చలికాలంలో చాలా మంది జలుబు, జ్వరంతో బాధపడుతుంటారు. జ్వరానికి అనేక కారణాలు ఉండవచ్చు.

వాతావరణంలో మార్పు, విపరీతమైన చలి కారణంగా ఫీవర్ వచ్చే ప్రమాదం ఎక్కువ. జ్వరం ఎక్కువ కాలం కొనసాగితే వైద్యులను సంప్రదించి అనేక రకాల మందులు వాడుతున్నారు. అయితే కొన్ని హెూం రెమెడీస్ సహాయంతో మీరు జ్వరం నుంచి ఉపశమనం పొందవచ్చుట. అవేంటో ఇప్పుడు చూద్దాం..



**కావాల్సిన పదార్థాలు..**

50 గ్రాముల శొంఠి చూర్ణం
50 గ్రాముల మిరియాల చూర్ణం
50 గ్రాముల ధనియాల చూర్ణం
50 గ్రాముల పసుపు
50 గ్రాముల తులసి చూర్ణం

**తయారీ విధానం**

ముందుగా స్టౌ వెలిగించుకుని ఓ గిన్నెలో 100 మిల్లీ లీటర్లు నీళ్లు పోసి వేడి చేసుకోవాలి. ఇవి వేడయ్యే లోపు మరో గిన్నెలో శొంఠి చూర్ణం, మిరియాలు, ధనియాలు, పసుపు, తులసి చూర్ణం వేసి బాగా కలపాలి. ఇప్పుడు మనం కలిపిన చూర్ణాన్ని ఒక చెంచాడు తీసుకుని ఈ నీటిలో వేసుకుని మరిగించుకోవాలి. బాగా మరిగిన తర్వాత స్టౌ ఆఫ్ చేసి వడబెట్టుకుంటే ఆయుర్వేద ఔషధం రెడీ అయినట్లే..

**ఎంత మోతాదులో తీసుకోవాలి?**

చలికాలంలో జ్వరం వచ్చినప్పుడు తగ్గడానికి సుమారుగా 40-50 మిల్లీ లీటర్ల పరిమాణంలో మూడు పూటాల తీసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఇంకా జ్వరం రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా వాడుకోవచ్చని అంటున్నారు. ఇలాంటి వారు ఉదయం, సాయంత్రం 30 మిల్లీ లీటర్ల పరిమాణంలో తీసుకోవాలని వివరించారు.

**ఈ కషాయం చేసుకుని తాగితే కలిగే ప్రమోజనాలు..**

చలికాలంలో వచ్చే కఫాన్ని తగ్గించడంలో శొంఠి ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇంకా జీర్ణశక్తిని మెరుగుపరిచి అజీర్తి సమస్యను తగ్గిస్తుందట. ముఖ్యంగా ఇన్‌ఫెక్షన్లు తగ్గడానికి, శరీరంలోని మలినాలు బయటకు వెళ్లడానికి మిరియాలు ఉపయోగపడుతుందన్నారు. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వైరల్ ఇన్ ఫెక్షన్లు, వైరస్‌లను తగ్గించడానికి పసుపు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆయుర్వేద ఔషధాల తయారీలో తులసి మొక్కను అనేక రకాలుగా వాడుతుంటారు. వైరల్ ఇన్‌ఫెక్షన్ , జ్వరాలు తగ్గడానికి తులసి చాలా సహాయపడుతుందని అంటున్నారు. జరాన్ని తగ్గించడంలో ధనియాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. జ్వరం వచ్చినప్పుడు ధనియాల కషాయం చేసుకుని తాగితే సరిపోతుందని అంటున్నారు.

## గీజర్‌లతో జాగ్రత్త.. ఈ టిప్స్ పాటించండి.. లేదంటే ప్రాణాలకే ప్రమాదం!



చలికాలం ప్రారంభమైంది. రోజు రోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. చలి కారణంగా.. చేతులు, ముఖం కడుక్కోవడానికి, స్నానానికి గీజర్లు వాడుతున్నారు. అదే సమయంలో ఎలక్ట్రిక్ గీజర్లతో పాటు ఎల్‌పీజీ గీజర్ల వాడకం కూడా పెరిగిపోయింది.ఇలాంటి పరిస్థితుల్లో గీజర్ల వల్ల ప్రమాదాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. స్నానం చేస్తూ స్పృహతప్పి పడిపోవడంతో పాటు పలు ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి. గ్రీజర్‌లు వాడేవాళ్లు ఈ జాగ్రత్తలు తప్పకుండా పాటించండి..**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**బాత్‌రూమ్‌లో గీజర్ ఉపయోగిస్తున్న వారు తప్పకుండా వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా గ్యాస్ గీజర్‌లను వాడేవారి బాత్‌రూమ్‌లో వెంటిలేషన్ కాస్త పెద్దగా ఉండాలి. ఎందుకంటే.. గీజర్ నుంచి ఏవైనా విషపూరిత గ్యాస్‌లు లీకైతే.. త్వరగా బయటకు వెళ్లిపోతాయి. గ్యాస్ గీజర్‌ను వెంటిలేషన్ లేని బాత్రూమ్‌లో ఇన్‌స్టాల్ చేయవద్దు. అలాగే గ్యాస్ గీజర్‌లను వాడేవారు ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలి. గీజర్ ఆన్‌లో ఉన్నప్పుడు ఫ్యాన్ కూడా ఆన్‌లోనే ఉండాలి. దీనివల్ల విడుదలైన వాయువులు బయటకు వెళ్లిపోతాయి.కొంతమంది గీజర్‌లను ఆఫ్ చేయడం మర్చిపోతుంటారు. కానీ, ఇలా అస్సలు చేయకూడదు. గీజర్ వాడిన తర్వాత బంద్ చేయాలి.అలాగే గీజర్‌లను పిల్లలకు అందకుండా.. కాస్త ఎత్తులో అమర్చుకోవడం మంచిది.**సర్వీసింగ్ తప్పనిసరి..**గీజర్ కు టెక్నీషియన్‌తో సర్వీసింగ్ చేయించండి. బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్నప్పుడు ఊపిరి పీల్చడానికి ఏమాత్రం అసౌకర్యంగా ఉన్నా కూడా.. వెంటనే బయటకు వచ్చేయండి. గీజర్ నుంచి వాటర్ లీకవుతున్నాయా ? లేదా ? అని తరచూ చెక్ చేస్తుండాలి. అలాగే ఏదైనా గ్యాస్ లీకవుతున్నట్లుగా అనిపిస్తే.. వెంటనే బాత్‌రూమ్‌లో నుంచి బయటకు రావాలి. ఆ తర్వాత మంచి టెక్నీషియన్‌తో రిపేర్ చేయించాలి. కొత్తగా గ్యాస్ గీజర్‌లను కొనుగోలు చేసేవారు మంచి రేటింగ్ ఉన్నవాటిని ఎంపిక చేసుకోండి. ఈ జాగ్రత్తలు పాటించడం వల్ల చాలా వరకు గ్యాస్ గీజర్ ద్వారా జరిగే ప్రమాదాలను నివారించవచ్చు.

## ఆదాయపు పన్నుపై సోషల్ మీడియాలో హాట్ డిబేట్.. భారీగా పేలుతున్న మాటల తూటాలు




సోషల్ మీడియాని ఎంటర్‌టైన్‌మెంట్‌లా చూసేవారు కొందరున్నారు. అయితే మరికొందరు తమకు జరిగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి ఓ ఆయుధంగా వాడుతున్నారు.సామాజిక సమస్యలపై ఇతరులకు అవగాహన పెంచడంలో, నలుగురికీ జ్ఞానం పంచడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. యాప్‌లో సమస్యను లేవనెత్తితే రోజుల తరబడి స్పందించని కొన్ని సంస్థలు.. సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో వెంటనే సమాధానం ఇస్తున్నాయంటే దాని పవర్ ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.నవీన్ కొప్పరం అనే సోషల్ మీడియా వినియోగదారుడు సగటు భారతీయుడు ఎదుర్కొంటున్న సమస్యపై X వేదికగా ఓ పోస్ట్ చేశారు. అదికాస్తా ఇప్పుడు నెట్టింట వైరల్‌గా అవుతోంది. తన ఇంటి దగ్గరల్లో ఉండే ఓ దోశ విక్రయదారుడు రోజుకు 20 వేల కంటే ఎక్కువ సంపాదిస్తున్నాడని తెలిపారు. అంటే నెలకు దాదాపు 6 లక్షలు తన ఆదాయం అని వెల్లడించారు. అందులో నుంచి అతనికయ్యే ఖర్చులు తీసివేసిన తర్వాత కూడా నెలకు సుమారు 3 నుంచి 3.5 లక్షలు ఆర్జిస్తున్నాడన్నారు.'ఆ రేంజ్‌లో సంపాదిస్తున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా ఆదాయపు పన్ను చెల్లించడు' అని చెప్పి ఒక్కసారిగా అందరినీ ఆలోచించచేశారు. ఇది దేశంలోని ఆదాయపు పన్ను నిబంధనల గురించి తీవ్ర చర్చకు దారితీసింది. దీంతో విక్రేతలు మరియు వేతన జీవుల ప్రయోజనాల గురించి పెద్ద డిబేట్ జరుగుతోంది. నెలకు 60 వేలు సంపాదించే ప్రైవేట్ సంస్థ ఉద్యోగి 10 శాతం ట్యాక్స్ పే చేయడం, నెలకు 3 లక్షలు ఆర్జించినా దోశ విక్రేత ఏమాత్రం పన్ను చెల్లించకపోవడం పట్ల దుమారం చెలరేగింది.ఈ క్రమంలో మరో వినియోగదారుడు ఇంకో విషయాన్ని లేవనెత్తడం జరుగుతున్న డిబేట్‌కి మరింత ఆజ్యం పోసింది. 'దోశ విక్రేతను పక్కన పెడితే డాక్టర్లు, లాయర్లు మరియు గ్యారేజీల సంగతి ఏమిటి? వారిలో చాలామంది విదేశాలకు సైతం వెకేషన్స్‌కు వెళతారు, భారీ ఇళ్లను నిర్మించుకుంటారు మరియు ఏటా కొత్త వాహనాన్ని కొనుగోలు చేస్తారు. అయినప్పటికీ పన్నులు చెల్లించరు. ఎలా మరియు ఎందుకు?' అని ప్రశ్నించడంతో పలువురు తమదైన శైలిలో కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు.

# జుట్టు రాలడం, చుండ్రు ఇబ్బంది పెడుతుందా..

## లవంగం నీటిని ట్రై చేయండి.. తక్షణ ఉపశమనం లభిస్తుంది

జాగ్రత్తలు తీసుకోకపోవడం, పెరిగిన కాలుష్యం, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మన ఆరోగ్యం, చర్మం, జుట్టు ఈ మూడింటికి హాని కలుగుతుంది.జుట్టు ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమవుతుంది. దాని కారణంగా అవి రాలడం ప్రారంభిస్తాయి. జుట్టు రాలడానికి చుండ్రు కూడా కారణం కావచ్చు,అయితే ఈ సమస్యలను సకాలంలో వదిలించుకోవాలి. జుట్టు సంరక్షణలో ఖరీదైన ఉత్పత్తులతో పాటు, ఇంటి నివారణలు కూడా ప్రయత్నించవచ్చు. వాటిలో ఒకటి లవంగం నీరు. లవంగం ఒక ఆయుర్వేద మూలిక, ఇది పోషకాల నిధి కూడా. విశేషమేమిటంటే ఒక్క లవంగం మన జుట్టు సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ఆహారపు రుచిని పెంచే లవంగాలు జుట్టుకు దివ్యౌషధంగా ఎలా పనిచేస్తాయో తెలుసుకుందాం. లవంగం నీటిని ఎలా తయారు చేయవచ్చో.. జుట్టుకు ఎలా ఉపయోగించవచ్చో తెలుసుకుందాం.

**లవంగం నీరు అంటే ఏమిటి?**

ఈ నీటిని సిద్ధం చేయడానికి మీరు అర టీస్పూన్ లవంగాలను ఉడకబెట్టాలి. ఇలా చేయడం ద్వారా హెయిర్ కేర్ థెరపీ వంటి పని చేసే నీటిలో బయోయాక్టివ్ సమ్మేళనాలు జోడించబడతాయి. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసే యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంది.



**లవంగం నీరు ఎలా పని చేస్తుంది?**

వయస్సు, స్కాల్ప్ ఇన్ఫెక్షన్, సరైన పోషకాహారం లేకపోవడం జుట్టు పెరుగుదలను నియంత్రిస్తుంది. సరళంగా చెప్పాలంటే జుట్టుకు మంచి పోషణ అవసరం. లవంగం నీటిలో పోషకాహారం, బలం రెండింటినీ అందించే యూజీనాల్ ఉంటుంది. అంతే కాదు ఈ నేచురల్ వాటర్ మన శిరోజాలను చుండ్రు నుండి కూడా కాపాడుతుంది. అసలైన, జుట్టు రాలడం కూడా ఫంగల్ ఇన్ఫెక్షన్ కారణంగా ప్రారంభమవుతుంది. మీరు దానిని లవంగం నీటితో చికిత్స చేయవచ్చు. నెత్తిమీద చుండ్రు లేదా అలెర్జీ సమస్యలు ఉన్నవారికి లవంగం నీరు చికిత్సగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పేను సమస్య పిల్లల్లో ఎక్కువగా వస్తుందని, వాటిని తొలగించేందుకు లవంగం నీరు కూడా ఉపయోగపడుతుందని అంటున్నారు.

**లవంగం నీరు వల్ల కలిగే ప్రయోజనాలు**

జుట్టు పెరుగుదలలో పెరుగుదల: లవంగం నూనెలో జుట్టు రాలడాన్ని నిరోధించే గుణాలు ఉన్నాయని చాలా అధ్యయనాలు వెల్లడించాయి. అందువల్ల ఇది మన జుట్టు పెరుగుదలను మెరుగుపరచడంలో ప్రభావవంతంగా ఉంటుంది.ఆక్సీకరణ ఒత్తిడి: ఒత్తిడి, కాలుష్యం, ధూమపానం, నిద్ర విధానాలు వంటి సమస్యలు శరీరంలో ఫ్రీ రాడికల్స్ ఉత్పత్తిని పెంచుతాయి. మనం ఆక్సీకరణ ఒత్తిడిని పొందడం ప్రారంభిస్తాము. లవంగాలలో పాలీఫెనాల్స్, ఇతర యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జుట్టు రాలడానికి సంబంధించిన ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి.చుండ్రును తొలగిస్తుంది: లవంగాలలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి చుండ్రు నుండి శిరోజాలను కాపాడతాయి. షాంపూ చేయడానికి ముందు లవంగం నీటిని జుట్టు, తలపై స్ప్రే చేయండి. మీరు కొన్ని రోజుల్లో తేడాను చూడటం ప్రారంభిస్తారు.పేను చికిత్స: భారతదేశంలో, సంవత్సరాలుగా వెంట్రుకలుగా మారిన పేనులకు లవంగాలు వంటి వాటితో చికిత్స చేస్తున్నారు. జుట్టులోని పేనును తొలగించి, మునుపటిలా హెల్తీగా మార్చే అంశాలు ఇందులో ఉన్నాయి. జుట్టు సంరక్షణలో లవంగం నీటిని ఉపయోగించడం ఉత్తమ ఎంపిక.

## డయాబెటిస్ ఉన్నవారు తీసుకోకూడని పండ్లు ఇవే.. తింటే ఎంత డెంజరో తెలుసా?

డయాబెటిస్ ఉన్నవారు తమ ఆహార నియమాలు పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. తినే ఆహారంతో పాటు పండ్లలో ఉన్న సహజ చక్కెర (ఫ్రక్టోస్) కారణంగా సమస్యను మరింత పెంచే అవకాశం ఉంది.

కొన్ని పండ్లను పరిమితంగా తినడం లేదా పూర్తిగా నివారించడం అవసరం. ఎందుకంటే కొన్ని పండ్లలో చక్కెర అధికంగా ఉండి, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే అవకాశం ఉంటుంది.అయితే, అన్ని పండ్లు డయాబెటిస్ ఉన్నవారికి హానికరం కాదు.ఇక్కడ డయాబెటిస్ ఉన్నవారు తినకూడని లేదా పరిమితంగా తీసుకోవాల్సిన కొన్ని పండ్లను వివరంగా తెలుసుకుందాం..

**1.సపోటాపండ్లు** సపోటాపండ్లలో సహజ చక్కెర శాతం అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచే అవకాశముంది. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండే ఈ పండ్లను డయాబెటిక్ రోగులు దూరంగా ఉంచటం మంచిది.

**2.అరటి :** పక్వమైన అరటి పండ్లు చక్కెరతో నిండిపోతాయి. ఒక చిన్న అరటి పండు తినడంలోనే 14-15 గ్రాముల చక్కెర ఉంటుంది. దీన్ని తగ్గింపు లేకుండా తింటే రక్తంలో చక్కెర



స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

**3.ద్రాక్ష :** ద్రాక్షలు సహజంగా చక్కెరతో నిండిపోతాయి. 10-15 ద్రాక్ష పండ్లలోనే 20-25 గ్రాముల చక్కెర ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెరను త్వరగా పెంచుతుంది. కాబట్టి, ద్రాక్షను పూర్తిగా నివారించటం లేదా పరిమితంగా తీసుకోవడం ఉత్తమం.

**4.మామిడిపండ్లు :** మామిడిపండ్లను "ఫ్రూట్ కింగ్" అని పిలిచినా, ఇవి డయాబెటిస్ ఉన్నవారికి అంత మంచివి కావు. అధిక చక్కెర శాతం కారణంగా, మామిడిపండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను గణనీయంగా పెంచుతాయి.

**5. పైనాపిల్ :** పైనాపిల్ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉన్న పండ్లలో ఒకటి. ఇది త్వరగా జీర్ణమై రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. కాబట్టి, ఇది కూడా డయాబెటిస్ ఉన్నవారు నివారించాలి.

**6.కస్టర్డ్ ఆపిల్ :** కస్టర్డ్ ఆపిల్లో సహజ చక్కెర అధికంగా ఉంటుంది. ఈ పండు డయాబెటిస్ రోగులకు అనువైనది కాదు, ముఖ్యంగా అధిక రక్త చక్కెర స్థాయిలు ఉన్నవారికి.

**డయాబెటిస్ ఉన్నవారు తీసుకోవచ్చు పండ్లు.**

డయాబెటిస్ ఉన్నవారు తమ ఆహారంలో పండ్లను జాగ్రత్తగా ఎంచుకుంటే, రక్త చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కనుక గ్లైసెమిక్ ఇండెక్స్ (GI) ఆధారంగా పండ్లను ఎంచుకోండి. GI తక్కువగా ఉండే పండ్లైన జామ, కివి , నారింజ, ఆపిల్, బెర్రీలు తినడం మంచిది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిండంలో సహాయపడుతాయి. పండ్లను మితంగా తీసుకోవడం అవసరం. ప్రతిరోజూ కొద్దిగా, నిర్దిష్ట మోతాదులో మాత్రమే పండ్లను తినండి. డాక్టర్ లేదా డైటీషియన్ సలహా మేరకు పండ్లను ఎంచుకోండి.

## వారానికి ఎంత బీరు తాగితే ఆరోగ్యానికి సురక్షితం?

బీరు, ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన పానీయం. కేవలం రుచి కోసం మాత్రమే కాకుండా, సరదాగాను, విశ్రాంతి కోసం కూడా చాలా మంది బీరును ఇష్టపడతారు. దీనిని తాగడం సరదాగా అనిపించినప్పటికీ, దీన్ని మితంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.మితమైంది అంటే ఎంత అనే విషయం వ్యక్తిగత ఆరోగ్యం,జీవనశైలి,వ్యతిరేక పరిమాణాలను బట్టి మారుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర ఆరోగ్య నిపుణుల ప్రకారం, మితమైన మద్యం సేవించడం ప్రతి రోజుకి లేదా వారానికి నిర్దిష్ట పరిమితిలో మాత్రమే చేయాలి.

**వారానికి ఎంత బీరు తాగొచ్చు?**

ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు: ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం, మహిళలు సుమారు 5శాతం ఆల్కహాల్‌తో రోజుకు 330 మిల్లీలీటర్ల బీర్ తాగాలని చెబుతోంది. అదే పురుషులు అయితే, 660 మిల్లీ లీటర్ల వరకు తాగొచ్చని అంటుంది. మహిళలు వారానికి 7-14 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. ఒక యూనిట్ అంటే సుమారుగా ఒక గ్లాస్ వైన్ లేదా ఒక బీర్ క్యాన్. పురుషులైతే వారానికి 14-21 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది.



**బీర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

గుండె ఆరోగ్యం: తక్కువ మోతాదులో బీర్ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు వివరించారు. బీర్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. బీర్‌లో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగాఉండి, కిడ్నీలో రాళ్ళు కరిగించడానికిసహాయపడతాయి.

**బీర్ తాగడం వల్ల కలిగే అనర్థాలు:**

బరువు పెరుగుదల: బీర్ అధికంగా తాగితే బరువు త్వరగా పెరిగిపోతారు. దీనివల్ల ఊబకాయం బారిన పడతారు. రాత్రి సమయాల్లో నిద్ర పట్టదు. ఉదయానికి హ్యాంగోవర్ గా ఉంటుంది. రోజూ బీరు తాగటం వల్ల దీర్ఘకాలంలో నిద్రలేమి సమస్యతోపాటు కిడ్నీ, లివర్ డ్యామేజ్ అవుతుంది. బ్లడ్ ప్రెజర్ పెరుగుతుంది. రోజూ బీరు తాగడం వల్ల కిడ్నీలపై ఎఫెక్ట్ పడుతుంది. ఈ కారణంగా కిడ్నీ స్టోన్ లేదా కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉంటుంది.బీర్ తాగడం వల్ల కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ఎక్కువ మోతాదులో తాగడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. బీరు తాగే విషయంలో ముఖ్యంగా వయస్సు, బరువు: వయస్సు, బరువు, ఆరోగ్య స్థితి, జెండర్ ఇవన్నీ బీర్ తాగే లిమిట్‌ని నిర్ణయిస్తాయి. కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవారు బీర్ తాగడం మానుకోవాలి. కొన్ని ఔషధాలతో బీర్ తాగడం వల్ల దుష్ప్రభావాలు వచ్చే అవకాశం ఉంది. కనుక, బీర్ తాగే ముందు మీ వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

P. Rajesh
9866334557, 9100900931
polagonirajeshgoud@gmail.com
PMR BUILDING PLANNER
House Planning, Building permission, HMDA & DTCP Layout Permission
Estimation, Home Loans, Valuations, Construction Drawings
Turkayamjal Village Road, Near Reddy Chicken Center



## గురుకుల హాస్టల్ ఆకస్మికంగా
# తనిఖీ చేసిన రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మెస్ చార్జీలు పెంచినప్పటికీ భోజనంలో నాణ్యత లేదంటూ ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

- స్వయంగా వండిన అన్నం, కూరల ను పరిశీలన
- అన్నం కూరలు సాంబారు పెరుగు నాసిరకంగా ఉన్నాయంటూ అధికారులపై ఆగ్రహం
- అన్నం మాడిపోవడంతో వంట మనిషిపై వంట ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం






**చండూర్ (మునుగోడు) నవంబర్ 29 (శాసనసభ న్యూస్) :** మునుగోడు పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల హాస్టల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. విద్యార్థినుల కోసం వండిన అన్నాన్ని, కూరలను, సాంబారు, పెరుగును స్వయంగా రుచి చూసి పరిశీలించారు. అన్నం మాడిపోవడంతో వంట తయారీ ఏజెన్సీ వై ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలు, పెరుగు ఎక్కడి నుండి వస్తున్నాయని పెరుగు ఇంత పుల్లగా ఎలా ఉంటుందని అధికారులను ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మెస్ చార్జీలు, కాస్మటిక్ చార్జీలు పెంచిందని, పెంచిన తర్వాత కూడా భోజనం నాసిరకంగా ఉంటే ఊరుకోమని హెచ్చరించారు. హాస్టల్లో స్వయంగా అన్నం కూరలు విద్యార్థినులకు వడ్డించి ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.మరో మారు ఈ హాస్టల్ కి వస్తానని భోజనం నాణ్యతతో లేకపోతే ఊరుకోమని హెచ్చరించారు.

# కిడ్నాప్ ప్లాన్ బెడిసి కొట్టింది..
# కటకటాల పాలు చేసింది

- వారం తిరగక ముందే కేసును చెదించిన పోలీసులు.
- సిబ్బందిని అభినందించిన మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి.



**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29 :** అదిబట్ల మున్సిపాలిటీ లో గత ఆరు రోజుల క్రిందట కిడ్నాప్ కు పాల్పడిన ఐదుగురి నింధితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు, ప్రధాన నిందితుడు ఎంబిబిఎస్ డాక్టర్, స్పోర్ట్స్ మెన్ గా ఉన్న కొరివి ధనరాజ్ ఈజీ మనీకి అలవాటుపడి ఆన్లైన్ లో పోలీసు యూనిఫాం పిస్టల్ ను కొనుగోలు చేశాడు. దీనిద్వారా అమాయక వ్యాపారులను టార్గెట్ చేసుకొని మహిళ వాయిస్ తో ఫోన్లు చేసి తమ వలలో వేసుకొని మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టయింది. ఈ నేపథ్యంలో అదిబట్ల సిఐ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించి కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే కేసును చేధించి నిందితులు పట్టుకున్నారు.మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి తెలిపిన పూర్తి వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 23న వ్యసనాలకు బానిసై మోసాలకు పాల్పడుతున్న ముఠా. బట్టల వ్యాపారి రచ్చ నారాయణను మహిళ వాయిస్ తో బొంగుళూర్ లోని మెట్రో సిటీ వెంచర్ లో ప్లాట్లు అమ్ముతామంటూ ఫోన్ కాల్ వచ్చింది. ప్లాటు కొనుగోలు చేయడానికి వచ్చిన నారాయణ కదలికలకు పరిశీలించిన దనరాజ్ టీం, నారాయణ ను బెదిరించి తలకు తుపాకీ పెట్టి కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పిర్యాదు చేశాడు. విలువైన డాక్యుమెంట్ల పై సంతకాలు, వేలిముద్ర లు తీసుకొని సుమారుగా 11 కిలోమీటర్లు త్రిప్పుతూ ఔటర్ రింగ్ రోడ్ వద్ద వ్యాపారి నారాయణను వదిలేసిన ధనారాజ్ టీం. నిందితుల నుండి కత్తులు, భూమికి సంబంధించిన బాండ్ పేపర్లను, పిస్టల్, పోలీసు యూనిఫాం,ఓ కారు,సెల్ ఫోన్స్ లను స్వాదీనం చేసుకుని శుక్రవారం రోజు నిందితులను అరెస్ట్ చేసి మీడియ సమావేశంలో హాజరు పరిచారు. మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి పూర్తి వివరాలను పరిశీలించి అనంతరం నిందితులను రిమాండ్ కు తరలించారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవి రాజు, సిఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం బస్సు డిపోలో కార్తీకమాసం వనభోజనాలు




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29 :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ఆర్టీసీ) ఎండి సజ్జనార్ ఆదేశానుసారం ఇబ్రహీంపట్నం డిపోకు సంబంధించిన ఆర్టీసీ, పీహెచ్ బి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు కార్తీకమాసం పురస్కరించుకొని డిపో ఆవరణలో డిపో మేనేజర్ వెంకట్ నర్సప్ప ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వనభోజనాలు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం లో డిపోకు సంబంధించిన ఉద్యోగుల అందరూ వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.భోజనం అనంతరం వివిధ క్రీడలు, పాటల పోటీలు, ఆటల పోటీలలో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వెంకట్ నర్సప్ప ఉద్యోగుల అందరూ వారి కుటుంబ సభ్యులతో ఒకేచోట భోజనం చేసే అవకాశం కల్పించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్ కు ధన్యవాదములు తెలుపుతూ, ఉద్యోగులందరూ రాబోయే రోజులలో మరింతగా కృషి చేసి ఇబ్రహీంపట్నం డిపోను అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి డిపో వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ ఎంసీ జంగయ్య, సుమిత్ర, ఏ ఎం టి రాజేష్, ఏ ఈ ఎం అజయ్, ఆఫీస్ సూపరింటెడెంట్ గణేష్ సూపర్వైజర్లు ఎల్ కె రెడ్డి, ఎస్టీ నాయక్, వీరన్న, ఆంజనేయులు, గణేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 10న ఇబ్రహీంపట్నంలో మాదిగల మహాసభను విజయవంతం చేయండి




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29 :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కొంద్రు ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. డిసెంబర్ 10 న జరిగే మాదిగల మహాసభను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన మాదిగ ముఖ్య నాయకులు మాదిగ జర్నలిస్ట్ ల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మాదిగల మహాసభ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా మందకృష్ణ మాదిగ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం విచ్చేస్తారని నియోజకవర్గంలో ఉన్న మాదిగ సోదరులు ఉద్యోగస్తులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు వేలాదిగా మాదిగ ఉపకులాల నాయకులు అందరూ ఇబ్రహీంపట్నంలో జరిగే భారీ బహిరంగ సభకు విచ్చేసి సభను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ లకు చెందిన నాయకులు మరియు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొనాలన్నారు.

## ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్
## - ముందస్తు బిజెపి నాయకుల అరెస్ట్



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29 :** గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే తీవ్ర పరిణామం ఎదుర్కోవాల్సి వస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించమంటే పరిష్కరించడం చేతగాని రాష్ట్ర ప్రభుత్వం బిజెపి కార్యకర్తలను అరెస్టు చేసి నిర్బంధించడం సిగ్గుచేటని,మసాబ్ ట్యాంక్ హైద్రాబాద్ లోని గురుకుల విద్యార్థుల సమస్యలపై బిజెపి ఎస్సీ ,ఎస్టీ, ఓబీసీ మోర్చా నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి శ్రేణులను ముందస్తు అరెస్టులు,గృహనిర్బంధం చేయడం ప్రభుత్వ అసహనానికి నిదర్శనమన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుక వినిపించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమని, నిరసనలు ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఉంటాయని ,కానీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రయత్నాలను అడ్డుకోవడమే ఈ చర్యల ఉద్దేశమని ఎద్దేవ చేశారు,ల్. అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్,ఎస్సీమోర్చ జిల్లా కార్యదర్శి నల్ల సైదులు, బిజెపి మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీశైలం,ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్,గడ్డి మహేందర్,కొరపాక శ్రీకాంత్,వంశి తదితరులు ఉన్నారు.

## దేవాలయంలో స్వాములకు అన్నదాన కార్యక్రమం

# దానం గుణం ఉండాలి

### అన్ని దానాల కన్నా అన్నదానం మిన మాజీ వార్డు సభ్యులు కొల్లం అనంతరెడ్డి




**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 29) :** మండల పరిధిలో మల్కిజ్ గూడ లో కాలభైరవ స్వామి గుడి ఆలయంలో స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని దేరంగుల నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం అనంతరం... దానం చేయడంలో మంచి గుణం ఉండాలి. అన్నదానాన్ని వివిధ రకాల దానంతో మహాదానమని కూడా అంటారు. ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి సకల సౌకర్యాలు ఉన్న,ఆకలితో ఉన్నవారికి పేదలకు,అనాధలకు వికలాంగులకు అన్నదానం చేస్తే మంచి జరుగుతుందని నమ్మకం.అన్నదానాన్ని కార్యక్రమం నిర్వహించడంలో కొంతమంది దాతలు కంబాలపల్లి రాములు, కంబాలపల్లి సుగుణమ్మ, కంబాలపల్లి శివ,దేరంగుల పాండు, కప్పటి రాఘవేందర్, గంజి యాదగిరి, తన వంతు సహకారాన్ని అందించారు. ఆ దాతలకు అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు ఈ కార్యక్రమాన్ని ఆస్వాదించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని మాజీ వార్డు సభ్యులు కొల్లం అనంతరెడ్డి తెలిపారు.

## రైతు పండుగను జయప్రదం చేయండి

### వందలాదిమంది రైతులు కదలిరండి వ్యవసాయ మండల అధికారి రవినాథ్






**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 29) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన యాడాది పురస్కరించుకొని , ప్రజాపాలన విజయోత్సవం మహబూబ్ నగర్ లో నేడు జరిగే రైతు పండగ సభను విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు యాచారం మండలం లో మూడు ఆర్టీసీ బస్సులు రైతు సభకు వెళ్లడానికి యాచారం రైతు వేదిక, మాల్ చౌరస్తా మంతన్ గౌరెల్లి నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరుతున్నాం. వందలాది మంది రైతులు సభకు రావాలని కోరుతున్నాను.

## నూతన కమిటీ ఎన్నికల సమావేశం



**చండూర్ నవంబర్ 29 (శాసనసభ న్యూస్) :** గురువారం రోజు చండూర్ మండలం పరిధిలోని కస్తాల గ్రామంలో ఆకారపు యేసు ను ఎమ్ ఆర్ పి ఎస్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బంజరము శ్రీనివాస్, ఎమ్ ఆర్ పి ఎస్ అధ్యక్షుడు ఇర్గి శ్రీశైలం, ఎమ్ ఎస్ పి జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్, ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా కన్వీనర్ నారపాక అంజి, ఎమ్ ఆర్ పి ఎస్ పట్టణ అధ్యక్షుడు ఇర్గి చరణ్, ఎలుతూరు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పండగకు బయలుదేరిన రైతులు




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29 :** చింతపల్లి మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాలమూరులో జరుగుతున్న రైతుల పండుగకు రైతులు శుక్రవారం నాడు బయలుదేరారు. మహబూబ్ నగర్ లో నవంబర్ 28,29, 30 తేదీల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల పండుగ జరుగుతుందని ఏవో శ్రవణ కుమారి అన్నారు. అదేవిధంగా వ్యవసాయ ప్రదర్శనలు , శాస్త్రవేత్తలచే వివిధ పంటలలో సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను 50 మంది రైతులను ఉదయం 6 గంటలకు బస్సుల్లో తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు. వారితోపాటు ఏవో. శ్రావణ కుమారి, ఏఈవోలు మధు,మౌనిక, ప్రియాంక పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సంబరాలు




**చండూర్ నవంబర్ 29 (శాసనసభ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఎఫ్.ఎస్.సి.ఎస్ చైర్మన్ & ఎన్డీసీసిబి డైరెక్టర్ కోడి సుష్మా గారి నేతృత్వంలో రైతు పండుగ సందర్భంగా రైతు సేవా సహకార సంఘం చండూరులో తేదీ 28.11.2024 నుండి 30.11.2024 రైతు పండగ నిర్వహించడం జరుగుతున్నది .ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు రుణమాఫీ సంఘంలో 280 మంది అర్హులైన రైతులకు గాను రూపాయలు ఒక కోటి తొంబై లక్షలు రుణమాఫీ అవడం జరిగినది. మిగతా రూపాయలు వ్యవసాయ అధికారుల చేసిన కుటుంబ నిర్ధారణలో 2 లక్షలకు పైబడి ఉన్న రుణాలను త్వరలో ప్రకటించే అవకాశం ఉన్నది. తెలంగాణ ప్రభుత్వము సన్నాల గాను వడ్లు కొనుగోలు కింటాకు 500 బోనసు ఇవ్వడం ద్వారా రైతులకు మేలు చేయడం జరుగుతున్నది. రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన రైతులకు సంవత్సరానికి 15000 చెల్లింపు, కవులు రైతులకు 12000 చెల్లించటం ద్వారా రైతులకు పెట్టుబడికి ఎంతో మేలు జరుగుతున్నది. అంతేకాకుండా రైతు బీమా ద్వారా పంట నష్టపోయిన రైతులకు బ్యాంక్ ఖాతా ద్వారా 30 రోజుల్లో బీమా డబ్బులు బదిలీ చేయడం జరుగుతున్నది. వ్యవసాయానికి అవసరమైన వస్తువులు కొనుగోలుపై, వ్యవసాయ ఉత్పాదిక్కాలపై దిగుమతి జీఎస్టీ తొలగించి రైతులకు ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతున్నది,వానాకాలం సీజన్ సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొంగోలు కేంద్రాల ద్వారా మండలం లో ఇప్పటి వరకు 25000 క్వింటాల్ల ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేయడం జరిగింది. రైతులకు వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, విత్తనాలు మా సంఘం నందు ఎల్లప్పుడు అందుబాటులో కలవు .తేదీ 30-11-2024 జరిగే రైతు పండుగ మహాసభ స్థలం అమిస్తాపూర్ జిల్లా మహబూబ్ నగర్ నందు రైతులు అందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని రైతులను కోరారు .ఈ రైతు పండగ సమావేశంలో ఎఫ్.ఎస్.సి.ఎస్ చండూరు ఉపాధ్యక్షుడు, పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది ,రైతులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## గిరి జాతి వృషభాన్ని ఆంబోతుగా సమర్పణ



**చండూర్ నవంబర్ 29 (శాసనసభ న్యూస్) :** చండూర్ మండలం పరిధిలోని చామలపల్లి గ్రామానికి హైదరాబాద్ కు చెందిన శ్రీ లక్ష్మీ నారాయణ సేవా సమితి , దివ్యచక్ర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్స్ దివ్య భవాని, వెంకట రమణ చక్రవర్తుల దంపతులు ద్వారక క్షేత్రం నుండి తీసుకువచ్చిన గిర్ జాతి వృషభాన్ని చామలపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సమర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ గో సేవ ద్వారా సిరి సంపదలు పొందుతూ, ఆయువు ఆరోగ్యాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనె ద్యేయంతో అరుదైన జాతికి చెందిన వృషభాన్ని సమర్పించడం జరిగిందని వారు తెలిపారు. వృషభాన్ని గ్రామ ప్రజలందరు తమ ఇంటి మనిషిలాగా చూసుకో వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, గ్రామస్తులు సి ఏ వెల్దండ కొండల్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు మర్ల రమేష్, గ్రామస్తులు ముదిగొండ ఆంజనేయులు, మేక రాజవర్ధన్ రెడ్డి,వెల్దండ శ్రీనివాస్ రెడ్డి, గౌఖ్యారి శేఖర్, గౌఖ్యారి వెంకటేశం,నేర్లకంటి వెంకటయ్య,పెందోట ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మృతి




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29 :** బైకును ట్రాక్టర్ ఢీ కొట్టిన సంఘటన లో యువకుడు మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన శెట్టి మల్ల వెంకటయ్య కుమారుడు శెట్టి మల్ల విక్రం 19 ప్రైవేటు ఉద్యోగం చేస్తూ గురువారం రాత్రి తన మోటారు బైకు పై గడియ గౌరారం నుండి చింతపల్లి గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఆర్ఆర్ కాలనీ వద్దకు రాగానే అదే సమయంలో %ఒ+05ాూ%6038 నెంబర్ గల ట్రాక్టర్ డ్రైవర్ గుండె మోని ఐలయ్య అదే గ్రామం నుండి అతి వేగంగా జాగ్రత్తగా,ట్రాక్టర్ నడుపుతూ అదే సమయంలో వెళ్తున్న శెట్టి మల్ల విక్రమ్ మోటర్ బైకును ఢీకొట్టడంతో విక్రమ్ బైక్ పై నుండి కింద పడిపోవడంతో తల కు బలమైన గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించే లోపు విక్రమ్ మార్గమధ్యంలో చనిపోయాడు. మృతుని తండ్రి శెట్టి మల్ల వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ బి. యాదయ్య తెలిపారు.

## బిజెపి పార్టీ నాయకులు ముందస్తు అరెస్ట్




**చండూర్(మునుగోడు) నవంబర్ 29 (శాసనసభ న్యూస్)** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రం డి ఎస్ ఎస్ భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మునుగోడు మండల పోలీస్ అధికారులు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, జిల్లా నాయకులు,బొడ్డు నాగరాజు గౌడ్ ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో గురుకులంలో ఆహార కలుషిత వలన విద్యార్థులు ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 48 విద్యార్థులు మృతి చెందడం విషాదకరం ఇంత జరుగుతు న్న సర్కారు చలించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఎక్కడ చూసినా నిర్లక్ష్యం. ఎడాదిగా హాస్టల్లో మరణాలు అనారోగ్యం కలుషిత ఆహారం తిని చనిపోవడం వంటి ఘటన పరిస్థితి తీవ్రతకు అర్థం పడుతున్నాయి. ఇప్పడి వరకు రాష్ట్రంలో 38 సార్లు ఫుడ్ పాయిజన్. 886 మంది విద్యార్థులు అస్వస్థత అయిన తమకు ఏమీ పట్టనట్టు ఉన్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం.ప్రాణాలు పోతున్న పట్టించుకోని రేవంత్ సర్కారు.రాష్ట్రం విద్యార్థులు ప్రాణలతో చేలగటం ఆడుతున్న రేవంత్ సర్కారు విద్యార్థ మరణాలకు భాధ్యత వస్తు వారి కుటుంబలకు నష్టపరిహారం చెల్లించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఈ ప్రభుత్వం అధికారులు పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు మరణలకు కారణం మైన వారి వేంటనే సస్పెండ్ చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున ఈ రేవంత్ సర్కారు డిమాండ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, బిజెవైయం నాయకులు ఏర్పుల నాగేష్, మేకల మహేష్, లక్షీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చండూర్ లో బిజెపి పార్టీ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్



**చండూర్ నవంబర్ 29 (శాసనసభ న్యూస్) :** హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో గురుకుల విద్యార్థుల సమస్యల పై బిజెపి పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపు ఇచ్చారు. దాంతో చండూర్ స్థానిక బిజెపి పార్టీ శ్రేణులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో నిర్బంధ పాలన సాగుతుందని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో చండూర్ బిజెపి పార్టీ మున్సిపల్ అద్యక్షుడు పందుల సత్యం గౌడ్, ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సీనియర్ నాయకులు తడకమళ్ళ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివస్ లో అమరవీరులకు నివాళులు

**- కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితాద ఇంద్రా రెడ్డి, పట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29 :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలో దీక్ష దివస్ ప్రోగ్రాంలో అమరవీరులకు నివాళులర్పించిన రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబిత ఇంద్రా రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ పి కృపేష్. ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు చిలకల బుగ్గరాములు, కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు మంద సురేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన గోడ పత్రిక ఆవిష్కరణ



**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29 :** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో డిసెంబర్ 1 వ తేదీన హైదరాబాద్-సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన కు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం నాడు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ గాదరి జంగయ్య, రాష్ట్ర కార్యనిర్వహణ అధికారి నల్లవెల్లి సంజీవ,మండల కో కన్వీనర్ గెంటేల ఆంజనేయులు,సింగర్ కూన యాదయ్య,గోరటి సాలయ్య,కూన మహేందర్,కూన వెంకటయ్య,కున రమేష్. జక్కుల కుమార్,జక్కుల అంజయ్య,జక్కుల మహేష్.కూన శ్రీరాములు,కున కృష్ణయ్య,కూన సత్తయ్య, కూన యాదయ్య,కూన నరసింహ్మా,కూన వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా 'దీక్షా దివస్'



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం 15 ఏళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ విషయాన్ని గుర్తుచేసుకుంటూ బీఆర్ఎస్ ఏటా నవంబర్ 29న దీక్షా దివస్ నిర్వహిస్తోంది.అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం అయ్యాయి. తెలంగాణ భవన్లో దీక్షా దివస్ ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ..

## కుండబద్దలు కొట్టేసిన జీవన్ రెడ్డి



**శాసనసభ / హైదరాబాద్ :** త్వరలోనే తెలంగాణలో మరో ఎన్నికల సంబురం రానుంది. జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రానుందని ఇప్పటికే జోరుగా ప్రచారం నడుస్తుండగా.. మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా సమీపిస్తున్నాయి. ఈ క్రమంలోనే.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీపై రకరకాల ప్రచారాలు నడుస్తున్నాయి. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్న టీ జీవన్ రెడ్డినే మరోసారి బరిలో దిగనున్నట్టుగా ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే.. ఈ వార్తలపై జీవన్ రెడ్డి స్పందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీపై పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకే నడుచుకుంటానంటూ.. జీవన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ విషయంలో తన వ్యక్తిగత నిర్ణయం అంటూ ఏమీ ఉండదని జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు. తన అభిప్రాయాన్ని ఇప్పటికే రాష్ట్ర నాయకత్వానికి తెలియజేసినట్టు తెలిపిన జీవన్ రెడ్డి.. అదే విషయాన్ని వారు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తారని పేర్కొన్నారు. అయితే.. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల టికెట్ విషయంలో మాత్రం తనకు ఎవరూ ఎలాంటి హామీ ఇవ్వలేదని జీవన్ రెడ్డి కుండబద్దలు కొట్టేశారు. గతంలో కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను వ్యక్తిగతంగా పోటీ చేయలేదని.. పార్టీ నిర్ణయం మేరకే బరిలో దిగానని.. ప్రజల అభిమానం, నమ్మకంతో గెలిచానని చెప్పుకొచ్చారు. పార్టీ హైకమాండ్ ఇచ్చిన హామీలతోనే జీవన్ రెడ్డి సైలెంట్ అయ్యారని వస్తున్న ఆరోపణలపై స్పందించిన జీవన్ రెడ్డి.. తనకు అలాంటి హామీలు ఎవరు ఏమీ ఇవ్వలేదని క్లారిటీ ఇచ్చారు. కాగా.. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహంగా ఉన్న జీవన్ రెడ్డి.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో దిగుతారా.. ఒకవేళ అధిష్ఠానం ఆయన వయసు రిత్యా టికెట్ ఇవ్వకపోతే పరిణామాలు ఎలా ఉండబోతున్నాయనేది తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అయితే.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి.. రాష్ట్ర నాయకత్వంపై జీవన్ రెడ్డి బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. మరోవైపు.. ఇటీవల కాంగ్రెస్ నాయకుడి హత్య జరగటంతో మరింత ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డితో పాటు వరంగల్, ఖమ్మం, నల్గొండకు చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీకాలం వచ్చే ఏడాది మార్చి 29న ముగియనున్న విషయం తెలిసిందే. ఈ తేదీ నాటికి ఆ ఎమ్మెల్సీ స్థానాల్లో కొత్త ఎమ్మెల్సీల ఎన్నిక ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే.. అధికార పార్టీగా ఆ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేరును అధిష్టానానికి పీసీసీ ప్రతిపాదించినట్టుగా ప్రచారం నడుస్తోంది. కాగా.. రాష్ట్ర నాయకత్వంపై ఉన్న కోపంతో.. పోటీకి జీవన్ రెడ్డి నిరాకరిస్తే ఇతరుల పేరును పరిశీలించేందుకు కూడా సీనియర్ మంత్రులతో కమిటీ వేయాలని పీసీసీ నిర్ణయించినట్టు తెలుస్తోంది.

# నైజీరియాలో విషాదం.. పడవ బోల్తా పడి 100 మంది మృతి



**శాసనసభ / డెస్క్ :** ఉత్తర నైజీరియాలోని నైజర్ నదిలో ఘోర విషాదం చోటుచేసుకుంది. 200 మంది ప్రయాణికులతో వెళ్తున్న పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో 100 మంది మృతిచెందారు. మృతుల్లో ఎక్కువగా మహిళలు ఉన్నారు. కోగి రాష్ట్రం నుంచి పొరుగున ఉన్న నైజర్ రాష్ట్రానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మరో 100 మంది గల్లంతైనట్లు నైజర్ స్టేట్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రతినిధి ఇబ్రహీం తెలిపారు. సామర్థ్యానికి మించి ప్రయాణం చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. లైఫ్ జాకెట్లు, సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కోగి రాష్ట్రం నుంచి నైజర్‌లో ఫుడ్ మార్కెట్‌కు వెళ్తుండగా ఈ పడవ ప్రమాదానికి గురైంది. గల్లంతైన వారిలో ఏడుగురు మృతి చెందారని.. మిగతా వారిని రక్షించేందుకు స్థానిక డైవర్లు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. బోటు మునగడానికి గల కారణాలను మాత్రం అధికారులు వెల్లడించలేదు. ఓవర్‌లోడ్ కారణంగానే ఈ ఘటన జరిగి ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణపై చలిపులి పంజా.. కనిష్ఠానికి ఉష్ణోగ్రతలు, ఈ జాగ్రత్తలు తీసుకోండి

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో చలి పులి పంజా విసురుతోంది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలు గజగజ వణికిపోతున్నారు. ఉదయం 8 దాటినా సూర్యుడి దర్శనం కలగటం లేదు. మంచు దుప్పటి కప్పేస్తుండటంతో వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సంగారెడ్డి, మెదక్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 11-15 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. ఈ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో అయితే 9 డిగ్రీల సెల్సియస్‌కు దిగువన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ మేరకు ఆయా జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు.

# పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించకపోతే వంట

## బందుపెట్టి సమ్మెకు దిగుతాము : సీఐటీయూ



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29 :** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే ఇవ్వకపోతే పాఠశాలల్లో వంట బందుపెట్టి సమ్మెకు దిగుతామని మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా కోశాధికారి సి హెచ్ సరిత హెచ్చరించారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఎం ఇ ఓ ఆఫీసు ముందు రెండో రోజు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు 10 నెలల బిల్లులు, 5 నెలల వేతనాలు గుడ్ల డబ్బులు 5 నెలాలవి రావాలని అన్నారు. నెలల తరబడి కార్మికులు బిల్లులు వేతనాలు సకాలంలో రాకపోయినా అప్పులు చేసి వంటలు చేసిపెడుతున్నామని అన్నారు. నెలల తరబడి బిల్లులు, వేతనాలు ఇవ్వకపోతే ఎలా వంట చేసి పెట్టాలని ఆవేదన వ్యక్తంచేశారు. అప్పుల వాళ్ళతో వేదింపులు బరించ లేక ఒపికనసించిదని అన్నారు. ఇటు టీచర్ల అటు అప్పుల వాల్ల వేదింపులు మరోవైపు కుటుంబాలు గడవని పరిస్థితి లో ఆత్మ హత్యలే సరణ్యమౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే బిల్లులు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగమ్మ, రాజమ్మ, లక్ష్మి,పద్మ,జంగమ్మ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం గడవకముందే 51 మంది విద్యార్థుల ప్రాణాలు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం
- విద్యార్థుల ఆత్మహత్యలపై న్యాయవిచరణ జరిపించాలి.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 29 :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వీరపట్నం శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకులు శుక్రవారం నాడు నిరసన తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ దొంతగోని శివ కృష్ణ మాట్లాడుతూ. గురుకుల హాస్టల్ లల్లో విద్యార్థుల మరణాలపైన వారి సమస్యలపైన హై కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి, గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు వారు మృత్యువుని జయించి బతికారు. ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది. ఈ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి లేడు ఈ ప్రభుత్వం విద్యార్థుల గురుంచి అసలు పట్టించుకోవడం లేదన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు ఎక్కడైనా ఏమైనా సంఘటన జరిగితే అధికారులు అస్సలు స్పందించడం లేదు అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయ లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి గారు ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాల అను బాగు చేయాలని కోరుతున్నాము అని అన్నారు లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యాంశెట్టి జగదీశ్వర్, వీరపట్నం నగర కార్యదర్శి, రుద్రపాల మహేందర్, జాయింట్ సెక్రెటరీ గుంజ నవీన్ నని, అజయ్, ఆశ్వంత్,సన్నీ , మౌనిక, వాని,, స్వాతి, సుప్రియ, ప్రీతి విద్యార్థులు పాల్గొన్నారు.

# లగచర్ల ఘటనలో 2 కేసులను కొట్టేసిన హైకోర్టు





**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో సంచలనంగా మారిన లగచర్ల ఘటనలో కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. ఏకంగా కలెక్టర్ మీదికి దాడికి ప్రయత్నిం చటం.. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే.. ఈ దాడి ఘటన రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టింటగా.. దీని వెనుకు పూర్తిగా కుట్ర కోణం ఉందని, అంతా ప్రీ ప్లాన్డ్‌గానే జరిగిందంటూ పోలీసులు తెలిపారు. ఈ కుట్రలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిదే ముఖ్యపాత్రగా భావించిన పోలీసులు.. ఆయనపై కేసులు నమోదు చేసి.. అరెస్టు చేసింది. ఈ కేసులో న్యాయస్థానం రిమాండ్ విధించగా.. నరేందర్ రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించారు. అయితే.. ఈ కేసులో నరేందర్ రెడ్డి బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా కోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ.. పట్నం నరేందర్ రెడ్డికి భారీ ఊరట లభించింది. లగచర్ల ఘటనలో భాగంగా.. పట్నం నరేందర్‌రెడ్డిపై బొంరాస్‌పేట పోలీసులు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయటం గమనార్హం. అయితే.. పట్నం నరేందర్ రెడ్డిపై పోలీసులు వేరువేరుగా కేసులు నమోదు చేశారంటూ.. ప్రభుత్వమే కుట్రపూరితం ఈ కేసులను నమోదు చేపించిందని ఆరోపిస్తూ ఆయన తరపున న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ మీద విచారణ చేపట్టిన న్యాయస్థానం.. నరేందర్ రెడ్డిపై నమోదు చేసిన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. ఒకే ఘటనపై వేర్వేరుగా కేసులు పెట్టకూడదన్న సుప్రీంకోర్టు తీర్పును హైకోర్టు ధర్మాసనం దృష్టికి.. నరేందర్ రెడ్డి తరపు న్యాయవాది తీసుకొచ్చారు. దాడి ఆధారంగా వేర్వేరుగా కేసులు నమోదు చేశారని ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు.. తీర్పును రిజర్వ్‌లో ఉంచి ఈరోజు వెలువరించింది. నరేందర్‌రెడ్డి తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన హైకోర్టు.. మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని కొట్టివేస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు.. లగచర్ల ఫార్మా సిటీ భూసేకరణ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లగచర్ల ఫార్మ సిటీ భూసేకరణకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం శుక్రవారం (నవంబర్ 29న) రద్దు చేసింది. ఫార్మా విలేజ్ కోసం దుద్యాల మండలం లగచర్లలో భూసేకరణను నిలిపివేస్తున్నట్టు ఉత్తర్వులు వెలువరించింది. అయితే.. ఆ ప్రాంతంలో టెక్స్‌టైల్ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు సర్కార్ కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చింది. మళ్లీ కొత్తగా ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

# వెన్నుదన్నుగా నిలిచిన ఉద్యమకారుడికి కేసీఆర్ గిఫ్ట్



**శాసనసభ / హైదరాబాద్ :** తన సంతోషాల్లోనే కాదు.. కష్టకాలంలోనూ వెన్నంటి ఉండి.. వెన్నుదన్నుగా నిలిచిన ఉద్యమకారుడ్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) సగౌరవంగా సత్కరించారు. పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ ఇన్‌చార్జ్‌గా దాదాపు 20 ఏళ్ల పాటు సేవలు అందించిన మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికారు. కుటుంబంతో కలిసి అమెరికాకు వెళ్లిపోతున్న ఆయనకు ఆత్మీయంగా బంగారు గొలుసు.. పట్టువస్త్రాలు సమర్పించి సాగనంపారు. బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి.. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కుటుంబంతో సహా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్, ఆయన సతీమణి శోభ.. ఆత్మీయంగా వారికి స్వాగతం పలికి ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ సీఎం బంగారు గొలుసును శ్రీనివాస్ రెడ్డి మెడలో వేశారు. అనంతరం పట్టువస్త్రాలు అందించి.. వారి పిల్లలకు కానుకలు బహూకరించారు. దగ్గరుండి కారు వద్దకు వెళ్లి మరి కేసీఆర్ దంపతులు.. శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. 'ఇది కేవలం నాకు జరిగిన సత్కారమే కాదు.. నాలాంటి ఎందరో తెలంగాణ వాదులకు జరిగిన సత్కారం' అని తెలిపారు. తెలంగాణ జాతిని మేల్కొల్పిన ఉద్యమ రథ సారథి.. తెలంగాణ ప్రగతి ప్రదాత కేసీఆర్ అని ఆయన కొనియాడారు. కేసీఆర్ వద్ద 25 ఏళ్ల పాటు పనిచేయడం అదృష్టమని.. అదితనకు దక్కిన గొప్ప అవకాశమని వ్యాఖ్యానించారు. 'కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదికాదు... తెలంగాణ కోసమే కేసీఆర్ జీవితం అర్పితం చేశారు.. తెలంగాణ ప్రజల హృదయాల్లో ఆయన స్థానం శాశ్వతం.. ప్రేమతో మీ కేసీఆర్.. (విత్ లవ్ ఫ్రమ్ కేసీఆర్) అని నాకు వేసిన లాకెట్... నాలాంటి తెలంగాణ వాదులందరికీ వేసిందిగా భావిస్తున్నా' అని మాజీ ఎమ్మెల్సీ తెలిపారు. జీవితాంతం తెలంగాణ కోసం పోరాడిన తనకు అమెరికా వెళ్లడం తప్పనిసరిగా మారిందని ఆయన అన్నారు. 'సొంతగడ్డను వదిలి వెళ్తున్నందుకు నాకు చాలా బాధగా ఉంది... కానీ తప్పని పరిస్థితి... తెలంగాణ వాదులందరి తరఫున కేసీఆర్‌కు ధన్యవాదాలు... అడ్డు తెరలు లేని ఆత్మీయతకు చిరునామా కేసీఆర్... హోదాతో సంబంధం లేని.. ఆత్మగల మనుషుల అనురాగ బంధం కేసీఆర్... తెలంగాణ మట్టి ఆత్మీయతకు నిలువుటద్దం కేసీఆర్... తెలంగాణ వాదికి ఘన సత్కారంతో మరోసారి రుజువైంది' అని శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఇక, ప్రొఫెసర్ శ్రీనివాసరెడ్డి అమెరికాలోనే స్థిరపడనున్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం!



**శాసనసభ / న్యూఢిల్లీ :** ఇండియా కూటమిలో బీటలు వారుతున్నాయి. కూటమిలో భాగమైన ఆమ్ ఆద్మీ పార్టీతో కాంగ్రెస్ సంబంధాలు తెగతెంపులు చేసుకున్నట్లు తెలుస్తోంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే దీనికి పునాది పడింది. తాజాగా కాంగ్రెస్ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌తో పొత్తు ఉండబోదని హస్తం పార్టీ శుక్రవారం తేల్చి చెప్పింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లలో పోటీ చేయబోతున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ ప్రకటించారు. ఢిల్లీ కాంగ్రెస్ సీఎం అభ్యర్థి విషయంలో ఎన్నికల తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ తాజా ప్రకటనతో దేశ రాజధాని హస్తినాలో ఆప్, బీజేపీ, కాంగ్రెస్ తలపడనున్నాయి. దీంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ట్రయాంగిల్ ఫైట్ జరగనుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కొత్త ఏడాది ప్రారంభంలోనే జరగనున్నాయి. ఇప్పటికే ఆప్ అధినేత కేజ్రీవాల్ 11 మంది అభ్యర్థులను ప్రకటించేశారు. ఇక బీజేపీ కూడా ఎన్నికల కోసం 43 కమిటీలను ఏర్పాటు చేసింది. ఇందులో మహిళలు, యువకులు, ఎస్సీలు, ఓబీసీలు మరియు కేంద్ర పథకాల లబ్ధిదారులతో సంప్రదింపుల కోసం ఉద్దేశించిన ప్రచారాలు ఉన్నాయి. బీజేపీ రాష్ట్ర చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా ఆదేశాల మేరకు కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. నామినేషన్, మీడియా సంబంధాలు, ప్రచార కథనాలను సూచించడం, సోషల్ మీడియా, డాక్యుమెంటేషన్, డేటా మేనేజ్‌మెంట్, ప్రత్యేక పరిచయాలు మరియు లాజిస్టిక్‌లు వంటి వివిధ ఎన్నికల సంబంధిత పనుల కోసం కమిటీలు ఏర్పాటు చేశారు. ఢిల్లీలో మొత్తం 70 నియోజకవర్గాలకు శాసనసభ ఎన్నికలు ఫిబ్రవరి 2025న లేదా అంతకు ముందు జరగాల్సి ఉంది. గతంలో అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 2020లో జరిగాయి. ఎన్నికల తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అరవింద్ కేజ్రీవాల్ మూడవ సారి ముఖ్యమంత్రి అయ్యారు. ఢిల్లీ అసెంబ్లీ పదవీకాలం 2025 ఫిబ్రవరి 15తో ముగియనుంది.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక





## 12వేలకు పైగా స్క్రీన్స్‌లో 'పుష్ప 2'.. నచ్చిన భాషలోనూ చూడొచ్చు: నిర్మాతలు రవిశంకర్, నవీన్

మరికొన్ని రోజుల్లో 'పుష్ప 2' బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు ప్రముఖ నగరాల్లో ఈవెంట్స్ నిర్వహించిన చిత్ర బృందం..తాజాగా ముంబయిలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పాల్గొంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని అత్యధిక స్క్రీన్స్‌లో ప్రదర్శించనున్నామని నిర్మాతలు తెలిపారు."ఎక్కడికెళ్లినా 'పుష్ప 2'కి మంచి స్పందన వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాని 12 వేలకుపైగా స్క్రీన్స్‌లో విడుదల చేయనున్నాం. ఐమ్యాక్స్‌లోనూ ఎక్కువ స్క్రీన్స్‌లో రిలీజ్ కానున్న సినిమా ఇదే. ఆరు భాషల్లో రాబోతున్న ఈ చిత్రాన్ని 'సినీ డబ్స్' యాప్ ద్వారా అందుబాటులో ఉన్న భాషను ఎంపిక చేసుకుని మూవీని ఆస్వాదించవచ్చు. ఈ మూవీ కోసం అల్లు అర్జున్ చాలా కష్టపడ్డారు. రష్మిక ఈ సినిమా కోసం 170 రోజులకుపైగా పని చేసింది. బెస్ట్ ప్రొడక్ట్ ఇచ్చేందుకు సుకుమార్ ఇంకా పని చేస్తూనే ఉన్నారు" అని నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి పేర్కొన్నారు.'పుష్ప 1' నుంచి 'మైత్రీ మూవీ మేకర్స్' సంస్థతో ప్రయాణం కొనసాగుతోందని నిర్మాత భూషణ్‌కుమార్ (టీ సిరీస్) తెలిపారు. హైదరాబాద్‌లో ఓసారి సుకుమార్‌ని కలిశానని, పని పట్ల అంకిత భావం ఉన్న దర్శకుడని కొనియాడారు. అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. రష్మిక హీరోయిన్. 'పుష్ప 1'కి కొనసాగింపుగా రూపొందిన ఈ మూవీ డిసెంబరు 5న విడుదల కానుంది.





## ధనుష్ దావాపై స్పందించిన నయనతార లాయర్

నటి నయనతార , ఆమె భర్త, దర్శకుడు విఘ్నేశ్ శివన్ పై ధనుష్ దావా వేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా నయనతార తరఫు లాయర్ స్పందించారు.'నయనతార బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో ఎలాంటి ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు.పర్మిషన్ లేకుండా 'నానుమ్ రౌడీ దాన్' విజువల్స్‌ను 'నయనతార బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో వాడుకోవడంతో ధనుష్ నిర్మాణసంస్థ తాజాగా మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్‌పై దావా వేసింది. దీనిపై నయనతార లాయర్ స్పందిస్తూ.. 'డాక్యుమెంటరీలో ఉపయోగించిన విజువల్స్ సినిమాలోవి కావు. అవి బీటీఎస్‌కు సంబంధించినవి. వ్యక్తిగత లైబ్రరీలో భాగం. కాబట్టి అది ఉల్లంఘన కిందకు రాదు' అని ఓ ఆంగ్ల మీడియాతో చెప్పారు. ఈ కేసుకు సంబంధించి మద్రాసు హైకోర్టులో తదుపరి విచారణ డిసెంబర్ 2న జరగనుంది.'నయనతార బియాండ్ ది ఫెయిరీ టేల్'లో 'నానుమ్ రౌడీ దాన్'కు సంబంధించిన ఫుటేజ్‌ను ఉపయోగించారని ధనుష్ ఆరోపించారు. ఆ కంటెంట్‌ను 24 గంటల్లో తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై నయనతార బహిరంగ లేఖ రిలీజ్ చేశారు. డాక్యుమెంటరీ ట్రైలర్‌లో మూడు సెకన్ల సీన్స్ ఉపయోగించినందుకు పరిహారంగా ఆయన రూ.10 కోట్లు డిమాండ్ చేశారని తెలిపారు. ఈసందర్భంగా ధనుష్ క్యారెక్టర్‌ను తప్పుబట్టారు. తనపై ఆయన ద్వేషం కనబరుస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కోలీవుడ్‌లో ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ఆమెకు పలువురు నటీమణులు మద్దతు తెలిపారు.

## జాతీయ అవార్డు వస్తుందనుకుంటున్నా: రష్మిక


అల్లు అర్జున్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం 'పుష్ప'. ఇప్పటికే విడుదలైన పార్ట్ 1 (పుష్ప ది రైజ్) ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు రాబట్టడమే కాకుండా ఎన్నో అవార్డులు తెచ్చిపెట్టింది.ముఖ్యంగా, అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. ఇప్పుడీ చిత్రానికి కొనసాగింపుగా సిద్ధమవుతోన్న చిత్రం 'పుష్ప ది రూల్'.ఈ చిత్రానికి గాను ఉత్తమ నటిగా తనకు జాతీయ అవార్డు వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు నటి రష్మిక.గోవా వేదికగా జరిగిన 'ఇఫ్ఫీ' ముగింపు వేడుకల్లో గురువారం రష్మిక సందడి చేశారు. 'పుష్ప ది రూల్' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాతతో కలిసి ఆమె ఇందులో పాల్గొన్నారు. అక్కడి మీడియాతో సినిమా విశేషాలు పంచుకున్నారు. "పుష్ప రాజ్ (అల్లు అర్జున్) సినిమా ఫైనల్ వర్క్‌లో బిజీగా ఉన్నారు. అందుకే ఆయన ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. మా చిత్రాన్ని ప్రమోట్ చేయడానికి ఇక్కడికి వచ్చా" అని తెలిపారు. "గతంలో అల్లు అర్జున్‌కు జాతీయఅవార్డు వచ్చింది. ఈసారి మీకు వస్తుందనుకుంటున్నారా?" అని విలేకరి ప్రశ్నించగా.. "వస్తుందనుకుంటున్నా" అని నవ్వులు పూయించారు. ఇదే కార్యక్రమంలో ఆమె 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి' పాటకు స్టేజ్‌పై స్టెప్పులేశారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. "ఇది యాక్షన్ సినిమా అని అందరూ అనుకుంటున్నారు. కానీ ఇదొక ఎమోషనల్ రైడ్‌లా ఉండనుంది. ఇందులో ఫ్యామిలీ స్టోరీ ఉంటుంది. అదే సినిమాలో కీలకమైన అంశం" అని ఆమె చెప్పారు.ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో 'పుష్ప' రూపుదిద్దుకుంది. దీనిని రెండు భాగాలుగా సిద్ధం చేసిన విషయం తెలిసిందే. 2021లో 'పుష్ప ది రైజ్'గా పార్ట్1 విడుదల చేశారు. పుష్పరాజ్.. ఒక సాధారణ కూలీ నుంచి ఎర్రచందనం సిండికేట్‌కు నాయకుడిగా ఎలా మారాడో చూపించారు. దీనికి కొనసాగింపుగా సిద్ధమైన 'పుష్ప ది రూల్' డిసెంబర్ 5న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. తన భార్య (శ్రీవల్లి) మాట కోసం పుష్పరాజ్ ఏం చేశాడు? ఇంటర్నేషనల్ మార్కెట్‌లోకి అతడు ఎలా అడుగుపెట్టాడు? భన్వర్‌సింగ్ శెకావత్ (ఫహద్ ఫాజిల్) నుంచి అతడికి ఎదురైన సవాళు ఏంటి? అనే ఆసక్తికర అంశాలతో ఇది ఉండనుందని తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్స్‌గా వర్క్ చేస్తున్నారు.

## ఆ సినిమా వెంకటేష్‌కైతే బాగుండేదన్న చిరంజీవి



హీరో ఇమేజ్‌ను బట్టి సినిమా కథ, యాక్షన్, భావోద్వేగాలు ఉండాలి. అలా లేనప్పుడు ఎంత పెద్ద హీరో సినిమా అయినా సరే ప్రేక్షకులు అక్కున చేర్చుకోరు.తన సినిమా కథల విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు అగ్ర కథానాయకుడు చిరంజీవి. కొన్నిసార్లు ఫలితం వేరేలా ఉన్నా, ఎక్కువశాతం అభిమానులను అలరించేందుకే ప్రయత్నిస్తారు. కొన్ని కథలు తనకన్నా తోటి హీరోలకు బాగుంటుందని సలహాలు కూడా ఇస్తారు. అలాంటి చిత్రాల్లో 'డాడీ' ఒకటి. సురేశ్‌కృష్ణ దర్శకత్వంలో 2001లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద పర్వాలేదనిపించింది. అయితే, చిరంజీవి మార్కు సూపర్‌హిట్‌ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ సినిమా కథ చెప్పగానే మరొక ఆలోచన లేకుండా వెంకటేష్ కైతే బాగుంటుందని చిరంజీవి సలహా ఇచ్చారట. ఆనాటి సంగతులను ఓ సందర్భంలో చిరు పంచుకున్నారిలా..!"డాడీ' కథను నాకు వినిపించారు. వినగానే ఇది నాకంటే వెంకటేష్‌కు బాగుంటుందనిపించింది. ఈ కథకు తను న్యాయం చేయగలడనుకున్నా. రచయిత భూపతి రాజాకు ఇదే విషయం చెప్పా. 'ఇది ఆయనకు మామూలుగా ఉంటుంది. మీకైతే ఫ్యామిలీమెన్‌గా కాస్త వెరైటీగా ఉంటుంది' అని భూపతిరాజా నన్ను ఒప్పించే ప్రయత్నం చేశారు. అయినా నేను కాస్త తటపటాయించా. ఈ కథ విన్న వారందరూ 'చిన్న పిల్లతో ఈ సినిమా మీకు బాగుంటుంది' అని సలహా ఇచ్చారు. చివరకు నేను కూడా బలవంతంగా ఒప్పుకొన్నా. రిజల్ట్ కూడా అలాగే ఉంది. కథ విన్నప్పుడు ఏమనుకున్నానో అదే జరిగింది. సినిమా విడుదలైన తర్వాత వెంకటేష్ నాకు ఫోన్ చేసి 'భలే సినిమా అండీ. నా మీద అయితే ఇంకా బాగా ఆడేదండీ' అనేశాడు. 'నీకైతే బాగుండేదని నేను చెప్పాను వెంకటేష్. కానీ వినలేదు' అని అన్నాను. అలాంటి కొన్ని ఫెయిల్యూర్స్ నా సినీ జీవితంలో ఉన్నాయి" అని చిరంజీవి చెప్పుకొన్నారు. ప్రస్తుతం చిరంజీవి వశిష్ఠ దర్శకత్వంలో 'విశ్వంభర'లో నటిస్తున్నారు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో ఇది రూపొందుతోంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' అనే మూవీ చేస్తున్నారు. 2025 సంక్రాంతి సందర్భంగా ఈ మూవీ విడుదల కానుంది.

## వేడుకగా నాగచైతన్య - శోభిత హల్దీ..ఫొటో వైరల్



నటుడు నాగచైతన్య – నటి శోభితా ధూళిపాళ్ల మరికొన్ని రోజుల్లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టనున్నారు.తాజాగా ఈ జంటకు హల్దీ వేడుక జరిగింది. కాబోయే వధూవరులను ఒకేచోట ఉంచి ఈ వేడుక నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వేడుకలో కుటుంబసభ్యులతోపాటు అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. ఈ జంటకు మంగళస్నానాలు చేయించి అభినందనలు తెలిపారు. దీనికి సంబంధించిన కొన్ని దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి.ధనుష్ దావాపై స్పందించిన నయనతార లాయర్ డిసెంబర్ 4న చైతన్య – శోభిత వివాహం జరగనుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ పెళ్లి తంతు నిర్వహించనున్నారు. దీని గురించి ఇటీవల చైతన్య మాట్లాడారు. శోభితతో జీవితాన్ని పంచుకునేందుకు తాను ఎదురుచూస్తున్నానని చెప్పారు. "మా పెళ్లి చాలా సింపుల్‌గా, సంప్రదాయబద్ధంగా జరగనుంది. ఈ వేడుకల్లో ఆర్భాటాలకు తావు లేదు. ఉత్సాహంగా పనులు జరుగుతున్నాయి. గెస్ట్ లిస్ట్, పెళ్లికి సంబంధించిన ఇతర విషయాలను ఇద్దరం కలిసి నిర్ణయిస్తున్నాం. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ మా కుటుంబానికి ఎంతో ప్రత్యేకం. స్టూడియోలోని తాతగారి విగ్రహం ఎదురుగా మా పెళ్లి జరగనుంది. ఆయన ఆశీస్సులు మాపై ఎప్పుడూ ఉండాలనే ఉద్దేశంతో ఇరు కుటుంబాలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాయి. ఆమెతో కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ఆశగా ఎదురుచూస్తున్నా. తనతో నేనెంతగానో కనెక్ట్ అయ్యా. తను నన్ను బాగా అర్థం చేసుకుంది. నా జీవితంలో ఏర్పడిన శూన్యాన్ని తను పూడుస్తుందని నమ్ముతున్నా" అని ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.



## ఆసీస్‌పై భారత్ అలా గెలుస్తుందనుకోలేదు ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్



బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ తొలి టెస్టులోనే భారత్ 295 పరుగుల భారీ తేడాతో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది.ఆసీస్ మాజీలే కాకుండా.. ప్రపంచ క్రికెట్ అభిమానులు షాక్‌కు గురయ్యారు. సొంతగడ్డపై కివీస్ చేతిలో సిరీస్ వైట్‌వాష్‌కు గురైన టీమ్‌ఇండియా నుంచి ఎవరూ ఇలాంటి విజయం ఊహించలేదు. పెర్త్ వేదికగా ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టులో తొలుత బ్యాటింగ్ తీసుకోవడంపైనా ఆశ్చర్యం వ్యక్తమైంది. కానీ, అదే భారత్ విజయానికి కారణమని.. సారథిగా వ్యవహరించిన బుమ్రాపై ప్రశంసల వర్షం కురిసింది. ఈ క్రమంలో ఆసీస్‌పై టీమ్‌ఇండియా ఇంతటి భారీ స్థాయిలో గెలుస్తుందని అనుకోలేదని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్ వ్యాఖ్యానించాడు."నేను ఆశ్చర్యపోయా. ఆసీస్‌ను చావుదెబ్బ కొట్టి విజయం సాధిస్తుందని అస్సలు నమ్మలేదు. అక్కడ ఆడటం విదేశీ జట్లకు చాలా కష్టం. వాకా మైదానం కాకపోయినా.. అలాంటిదే అయిన కొత్త స్టేడియంలోనూ భారత్ ఆధిపత్యం ప్రదర్శించింది. టాస్ ఓడి బ్యాటింగ్ తీసుకోవడం ఒక ఎత్తు.. తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే ఆలౌటైనా.. ఏమాత్రం తడబాటుకు గురి కాకుండా ఆసీస్‌కు సవాల్ విసిరింది. కొత్త బంతితో బుమ్రా ప్రత్యర్థి బ్యాటర్లను కకావికలం చేశాడు. జట్టులోని ప్రతి ఒక్కరి సహకారం బాగుంది. అశ్విన్, రవీంద్ర జడేజా లేకుండానే బరిలోకి దిగడం సాహసోపేత నిర్ణయమే" అని కుక్ తెలిపాడు.భారత జట్టును చూస్తే భయమేస్తోంది: ఫిన్ "భారత జట్టును చూస్తుంటే అద్భుతమనిపిస్తోంది. జైస్వాల్ భారీ శతకం కొట్టాడు. ఇక్కడంతా జస్‌ప్రీత్ బుమ్రానే స్పెషల్. నిజాయతీగా చెప్పాలంటే బుమ్రా బౌలింగ్‌ను చూడాలనిపిస్తూనే ఉంటుంది. అతడు వికెట్లనే లక్ష్యంగా చేసుకుని బంతులను సంధిస్తాడు. స్మిత్, లబుషేన్ ఇలానే వికెట్లను సమర్పించారు. పేస్‌కు అతడి నైపుణ్యం మిక్స్ చేసి బౌలింగ్ చేస్తాడు. ఆఫ్‌సైడ్ దిశగా వేసే బంతులు స్వింగ్ అయి దూసుకొస్తాయి" అని స్టీఫెన్ ఫిన్ వ్యాఖ్యానించాడు.

## 'పృథ్వీకి మూడేళ్ల క్రితమే కాంబ్లీ గురించి చెప్పా': మాజీ క్రికెటర్



ఐపీఎల్ 2025 మెగా వేలంలో భారత యువ ఆటగాడు పృథ్వీ షా ను తీసుకొనేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు.గతేడాది వరకు దిల్లీకి ఆడిన పృథ్వీ మెరుగైన ప్రదర్శన చేయడంలో దారుణంగా విఫలమయ్యాడు. కనీస ధర రూ.75 లక్షలకు తీసుకొనేందుకు ఎవరూ రాకపోవడం గమనార్హం. అతడు దిల్లీకి ఆడిన సమయంలో దగ్గరగా గమనించిన మాజీ క్రికెటర్ ప్రవీణ్ ఆమ్రే ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు.క్రికెటర్‌గా చిన్నవయసులో వచ్చిన కీర్తి ప్రతిష్ఠలను పృథ్వీ హ్యాండిల్ చేయలేకపోయుండొచ్చని అభిప్రాయపడ్డాడు. " మూడు సంవత్సరాల క్రితం వినోద్ కాంబ్లీ గురించి చెప్పాను. కాంబ్లీ పతనాన్ని నేను దగ్గరి నుంచి చూశాను. ఈ తరానికి కొన్ని విషయాలు నేర్పించడం అంత ఈజీ కాదు. పృథ్వీ 23ఏళ్లకే రూ.34–40కోట్లు సంపాదించి ఉండాలి. ఓ ఐఐఎం గ్రాడ్యుయేట్ కూడా అంత సంపాదిస్తారా? చిన్న వయసులో అంత సంపాదించినప్పుడు దృష్టి మరలుతుంది. అందుకే క్రికెట్‌కు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు మంచి మిత్రులు, డబ్బును ఎలా మేనేజ్ చేయాలో తెలుసుకోవడం ముఖ్యం.అతడి జీవితం భారత క్రికెట్‌లో ఒక కేస్ స్టడీ. అతడికి జరిగింది ఇంకెవరికీ జరగకూడదు. ప్రతిభ ఒక్కటే ఉన్నతస్థాయికి తీసుకెళ్లదు. క్రమశిక్షణ, సంకల్పం, అంకితభావం చాలా ముఖ్యం. దిల్లీ జట్టు కొనుగోలు చేసినప్పుడు అతడు భారత జట్టు అండర్ 19 జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. అతడి ప్రతిభను సమర్థించిన జట్టు దిల్లీ. ఆరేళ్ల పాటు అతడికి మద్దతు ఇచ్చింది. కానీ అతడి క్రమశిక్షణారాహిత్యమే దెబ్బతీసింది. దిల్లీ జట్టు అతడిని వదులుకోవడం శిక్ష కాదు. అతడు సరైన మార్గంలో రావాలని మేం కోరుకున్నాం. అతను ఈ వేలంలో ఎదుర్కొన్న పరిస్థితిని సానుకూలంగా తీసుకుంటాడని ఆశిస్తున్నా. అతనికి ఇంకా వయస్సు ఉంది" అని ఆమ్రే ఆశాభావం వ్యక్తం చేశాడు.పృథ్వీ ప్రతిభ ఎలాంటిదో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. సెహ్వాగ్ తరహాలో కాలు కదపకుండా అద్భుత టైమింగ్‌తో బంతిని బౌండరీకి పంపగల ప్రత్యేక నైపుణ్యం అతడి సొంతం. మైదానం నలుమూలలా షాట్లు ఆడగల షా.. ఓసారి కుదురుకున్నాడంటే బౌలర్లకు చుక్కలే. తన నాయకత్వంలో భారత జట్టు అండర్–19 ప్రపంచకప్ గెలిచింది. 18 ఏళ్లకే అతను భారత టెస్టు జట్టులో అరంగేట్రం చేశాడు. కానీ టీనేజీలోనే వచ్చిన పేరు ప్రఖ్యాతులు, డబ్బు అతణ్ని దెబ్బతీశాయి. ఐపీఎల్‌లోనూ దిల్లీ జట్టులో వచ్చిన బోలెడు అవకాశాలను అతను ఉపయోగంచుకోలేకపోయాడు. దీంతో ఈసారి వేలంలో ఎవ్వరూ అతణ్ని కొనలేదు.

## విరాట్ కోహ్లీ నుంచి నేర్చుకోండి..: ఆసీస్ ద్వయానికి పాంటింగ్ సూచన



ఆత్మవిశ్వాసంతో ఆడితే పరుగులు సాధించవచ్చని భారత బ్యాటర్ విరాట్ కోహ్లీ నిరూపించాడని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ వ్యాఖ్యానించాడు.బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టులో విరాట్ సెంచరీ కొట్టిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ఆసీస్ బ్యాటర్లు లబుషేన్, స్టీవ్ స్మిత్ మాత్రం తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. పెర్త్ పిచ్‌పై పేసర్లను అడ్డుకోవడంలో విరాట్‌ను చూసి వీరిద్దరూ నేర్చుకోవాలని రికీ పాంటింగ్ సూచించాడు. అడిలైడ్ వేదికగా రెండో టెస్టు డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుందని.. ఆసీస్ తుది జట్టులో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని పాంటింగ్ అభిప్రాయపడ్డాడు."విరాట్ కోహ్లీ తన గేమ్‌పై నమ్మకంతో ఉన్నాడు. ఆసీస్‌తో తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఫుట్‌వర్క్‌పై తీవ్రంగా శ్రమించాడు. తొలి ఇన్నింగ్స్‌తో పోలిస్తే విభిన్నంగా ఆడాడు. అందుకే, అతడిని చూసి స్మిత్, లబుషేన్ నేర్చుకోవాలని చెబుతా. కివీస్‌తో సిరీస్‌లో పెద్దగా పరుగులు చేయని కోహ్లీ.. ఇక్కడికి మాత్రం ఆత్మవిశ్వాసంతో వచ్చాడు. ప్రత్యర్థి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలో అతడికి తెలుసు. తన బలాలపై దృష్టిపెట్టాడు. ఆసీస్ బ్యాటర్లు కూడా అదే మార్గంలో పయనించాలి. లేకపోతే సిరీస్‌లో మరింత వెనుకబడే అవకాశం లేకపోలేదు" అని పాంటింగ్ తెలిపాడు.భారత్‌తో తొలి టెస్టుతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ మెక్‌స్వీనే దారుణంగా విఫలమయ్యాడు. దీంతో రెండో టెస్టుకు అతడిని పక్కన పెట్టాలనే డిమాండ్లు వచ్చాయి. కానీ, రికీ పాంటింగ్ మాత్రం అతడికి మద్దతుగా నిలిచాడు. తాను ప్రకటించిన ఫైనల్ లో మెక్‌స్వీనేకి అవకాశం ఇచ్చాడు.